ప్రజాశక్తి

గురువారం 21 నవంబర్ 2024 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా



సిబ్బంది సొమ్ముతో వారోత్సవాలా?


- గ్రంథాలయాలకు నయాపైసా విడుదల చేయని ప్రభుత్వం
- జీతాలు కూడా లేక నిధుల లేమితో ఉద్యోగులు అప్పులపాలు

ప్రజాశక్తి - ఉంగుటూరు : ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా జరిగాయి. అయితే ఈ వారోత్సవాలకు ప్రభుత్వం ఆనవాయితీకి విరుద్ధంగా ఒక్కపైసా కూడా విడుదల చేయకపోవడంతో నిధుల లేమి సమస్య ఎదురైంది. కృష్ణాజిల్లాలో 110 గ్రంథాలయాల్లో జాతీయ 57వ గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలు బుధవారంతో ముగిశాయి. వారోత్సవాలు నిర్వహణకు ప్రభుత్వం గ్రేడ్ 1 గ్రంథాలయాలకు రూ.15 వేలు, గ్రేడ్ 2కు రూ.12 వేలు, గ్రేడ్ 3కి రూ.10 వేల చొప్పున ప్రతిఏటా నిధులు విడుదల చేసేది. అలాంటిది ఈ ఏడాది ఒక్కపైసా కూడా విడుదల చేయలేదు. ఈ నేపథ్యంలో గ్రంథాలయాల అధికారులు తమ సొంత డబ్బులు వెచ్చించి వారోత్సవాలను నిర్వహించాల్సిన దుస్థితి ఏర్పడింది. చివరికి గ్రంథాలయాల సిబ్బంది వేతనాలు కూడా ప్రభుత్వం ఈనెల 19వ తేదీ వరకూ చెల్లించలేదు. దీంతో వారి కుటుంబాలు గడపడమే కష్టంగా మారింది. వారోత్సవాల నిర్వహణకు డబ్బుల్లేక అప్పులు చేయాల్సి వచ్చింది. ఎట్టకేలకు బుధవారం ఉద్యోగులకు విడుదల చేసినా ఉత్సవాల నిర్వహణకు చేసిన ఖర్చును ప్రభుత్వం చెల్లించలేదు. 1968లో గ్రంథాలయ సంస్థ ప్రారంభం నుండి ప్రత్యేక బడ్జెట్ కేటాయింపులు చేసి వారోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. కానీ ఈసారి గ్రంథాలయాల వారోత్సవాలు, ఇతర అవసరాలకు ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. దీంతో గ్రంథాలయాల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏ పాటిదో అర్థమవుతోంది.

విన్నకోట పోస్టాఫీసులో ఖాతాదారుల సొమ్ము గోల్‌మాల్

◆రూ.40 లక్షలకుపైగా స్వాహా





పోస్టల్ ఉద్యోగి ఈడే రాజా; విన్నకోట పోస్టాఫీసు



ప్రజాశక్తి - గుడ్లవల్లేరు : కృష్ణాజిల్లా గుడ్లవల్లేరు మండలం విన్నకోట పోస్టాఫీసులో 1,482 మంది ఖతాదారులకు సంబంధించిన సొమ్ము గోల్‌మాల్ అయ్యింది. పోస్టాఫీసు ఉద్యోగి ఈడే రాజా నిర్వాకంతో ఖాతాదారుల సొమ్ము రూ.40 లక్షలు పక్కదారి పట్టాయి. పోస్టల్ అధికారుల కథనం ప్రకారం.... ఎబిపిఎంగా ఉన్న కాగిత వర షణ్ముయి ఈ పోస్టాఫీసులో ఎన్నో ఏళ్లుగా పర్మినెంట్ ఉద్యోగిగా ఉన్నారు. వివాహ అనంతరం ఖాళీగా ఉంటున్న తన భర్త ఈడే రాజాకు బిపిఎంగా తాత్కాలిక ఉద్యోగం ఇవ్వాలని ఉన్నతాధికారులకు విన్నవించుకున్నారు. అధికారుల ఆమోదం మేరకు తన భార్య తర్ఫీదుతో ఈడే రాజా బిపిఎంగా ఇక్కడే విధులు నిర్వహిస్తున్నాడు. ఈ పోస్టాఫీసులో ఆ భార్యా భర్తలు ఇద్దరే ఉద్యోగులుగా ఉన్నారు. దీంతో రాజా దురాలోచనలకు పూనుకున్నాడు. ఎబిపిఎంగా ఉన్న వరుణ్మయి గ్రామస్తులతో నమ్మకంగా ఉండటాన్ని కొద్దిరోజులపాటు రాజా గమనిస్తూ వచ్చాడు. ఆమెకు టైఫాయిడ్ జ్వరం వచ్చి రెండు నెలలు ఇంటి వద్దే ఉండాల్సి వచ్చింది. దీనిని అవకాశంగా తీసుకుని ఖాతాదారుల డిపాజిట్లను పక్కదారి పట్టించాడు. ఒక్కడే విధుల్లో ఉన్నప్పుడు ఖాతాదారుల నుంచి కలెక్షన్ తీసుకోవడం ప్రారంభించాడు. అయితే ఖాతాదారులు తమ గడువు తీరిన డిపాజిట్లను తిరిగి డిపాజిట్ చేయాలని కోరుతున్నా చేయడంలేదు. దీంతోపాటు విత్‌డ్రాలపై ఖాతాదారులతో సంతకాలు చేయించేవాడు. ఆ సొమ్మును డ్రా చేసి తన జల్సాలకు వాడుకుంటూ వచ్చాడు. కొంతమంది ఖాతాదారులకు ఆన్లైన్ చెల్లించకుండా వారి పాసు పుస్తకాలపై మాత్రమే జమ చేసినట్లు రాసేవాడు. నిరక్ష్యరాస్యులకైతే పాసు పుస్తకాలపై కూడా జమచేసినట్లు రాయకుండా ఉండేవాడు. దీంతో అనుమానం వచ్చిన కొంతమంది ఖాతాదారులు... ఏలూరు జిల్లా ముదినేపల్లి పోస్టల్ సర్కిల్ పరిధిలో విన్నకోట పోస్టాఫీసు ఉండటంతో అక్కడికి వెళ్లి ఫిర్యాదు చేశారు. విచారించిన పోస్టల్ శాఖ ఉన్నతాధికారులు పాసు పుస్తకాలతోపాటు డిపాజిట్లు ఆన్లైన్‌లో జమ కాలేదని నిర్ధారించారు. దీంతో బిపిఎంగా పనిచేస్తున్న ఈడే రాజా బండారం బట్టబయలైంది. ఖాతాదారుల ఆందోళనతో వెంటనే ఈ వ్యవహారంపై విచారించాలని ఉన్నతాధికారుల నుంఇ గుడివాడ పోస్టల్ అధికారులకు ఆదేశాలు వచ్చాయి. అధికారులు ఆగమేఘాలమీద విన్నకోట పోస్టాఫీసు వెళ్లి విచారణ చేపట్టారు. ఈ పోస్టాఫీసు పరిధిలోని పురిటిపాడు, చినగొన్నూరు, కట్టవానిచెరువు, విన్నకోట గ్రామాల్లోని ఖాతాదారుల పాసు పుస్తకాలను తనిఖీ చేశారు. మొత్తం 1,482 పాసు పుస్తకాల్లో 718 పుస్తకాలను తనిఖీ చేసేసరికే రూ.17.50 లక్షల అవినీతి తేలింది. నిందితుడు రాజా నుంచి ఇప్పటికే ఆ మొత్తాన్ని అధికారులు రికవరీ చేశారు. ఇంకా తవ్వే కొద్దీ అవినీతి బయట పడుతోంది. రాజా పక్కదారి పట్టించిన సొమ్ము రూ.40 లక్షలకుపైగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. నెల రోజుల్లో విచారణ పూర్తి చేసి నిందితుని నుంచి పూర్తి స్థాయిలో దొంగిలించిన సొమ్మును రికవరీ చేస్తామని పోస్టల్ అధికారులు చెబుతున్నారు.

పిహెచ్‌సిల నిర్వహణపై శ్రద్ధ వహించాలి

- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ డాక్టర్ వాకాటి కరుణ

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : పిహెచ్‌సిల నిర్వహణ పట్ల శ్రద్ధ వహించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ డాక్టర్ వాకాటి కరుణ వైద్యాధికారులను ఆదేశించారు. మచిలీపట్నంలోని కృష్ణాజిల్లా పరిషత్ మీటింగ్ హాల్లో జిల్లా కలెక్టర్, డిఎంఅండ్‌హెచ్‌ఒ, పిహెచ్‌సి వైద్యాధికారులతో ఆమె బుధవారం క్లస్టర్ల వారీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి పిహెచ్‌సిని మ్యాప్ చేసి వైద్య సదుపాయాలన్నీ రోగులకు అందేలా చూడాలన్నారు. ఇమ్యునైజేషన్ నూరు శాతం జరుగుతోందన్నారు. హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్‌కు శిక్షణ చాలా ముఖ్యమన్నారు. ఆ దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రోటోకాల్ ప్రకారం గర్భవతుల ఎనీమియా రీడింగ్స్ కరెక్ట్‌గా నమోదు చేయాలన్నారు. బయోమెడికల్ ఎక్విప్మెంట్ లేని చోట్ల వాటిని ఏర్పాటు చేయాలన్నారు. వైద్య పరికరాలు పనిచేసేలా చూడాలని, ఉన్న వాటిని వినియోగించాలని అన్నారు. ల్యాబ్ టెక్నీషియన్ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుని, రోగులకు వైద్య పరీక్షలు పూర్తిస్థాయిలో అందేలా చూడాలని అన్నారు. మహిళలకు కేన్సర్ స్క్రీనింగ్ సర్వే పటిష్టవంతంగా నిర్వహించాలన్నారు. క్షయ, కుష్టు వ్యాధుల నివారణ, నియంత్రణ కార్యక్రమాల నిర్వహణలో అలసత్వం వహించొద్దని హెచ్చరించారు. ప్రోగ్రాం అధికారులకు, పిహెచ్‌సి వైద్యాధికారులకు అవసరమైన ఇండక్షన్ ట్రైనింగ్ నిర్వహించాలన్నారు. బయోమెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ సిస్టం సరిగా నిర్వహించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల లోపల పరిశుభ్రత, శానిటేషన్‌తో పాటు పిహెచ్‌సి ఆవరణ కూడా పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఎదురు మొండి దీవుల్లో పిహెచ్‌సి వైద్యులకు నివాస సదుపాయం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ 'నౌ యువర్ అభా' డ్రైవ్ చేపట్టి సచివాలయాల వారీ ఆభా కార్డులు ప్రింటింగ్ చేసి అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. కొత్త పిహెచ్‌సి భవనాలు నిర్మించి ప్రారంభానికి నోచని చోట్ల మిగిలిన పనులను గుర్తించాలని, జాబితా తయారు చేసుకుని వాటిని పూర్తి చేసేలా కషి చేస్తామని అన్నారు. నర్సులకు, ఇతర వైద్య సిబ్బందికి వెంటనే శిక్షణ ఇవ్వడానికి చర్యలు తీసుకుంటామన్నారు. అందరూ ప్రోగ్రాం వైద్యాధికారులతో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి, వారి కార్యక్రమాలు సక్రమంగా అమలు జరిగేలా పర్యవేక్షిస్తామన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా కమిషనర్ ప్రత్యేక చొరవతో జిల్లాలో ఉన్న అన్ని పిహెచ్‌సిలను రాష్ట్రస్థాయి ప్రోగ్రాం అధికారులు సందర్శించి అక్కడి పరిస్థితులు, స్థితిగతులను పరిశీలించి నివేదిక ఇవ్వాలని పంపడం విశేషం అన్నారు. తొలుత వివిధ వైద్య విభాగాల రాష్ట్రస్థాయి (మిగతా 2లో)



సమావేశంలో మాట్లాడుతున్న వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ డాక్టర్ కరుణ



విజయవాడలోని కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న వెలుగు విఒఎలతో నేతలు ఎన్‌సిహెచ్.శ్రీనివాస్, ఎ.కమల, ఉమాదేవి, చాంద్ బేగం తదితరులు

మూడేళ్ల కాల పరిమితి సర్క్యులర్ రద్దు చేయండి

- వెలుగు విఒఎల ధర్నాలో నేతల డిమాండ్

ప్రజాశక్తి - విజయవాడ : వెలుగు విఒఎల సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని పలువురు నేతలు హెచ్చరించారు. వెలుగు విఓఏల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎపి వెలుగు యానిమేటర్స్ (విఓఏ) ఉద్యోగుల సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో బుధవారం విజయవాడ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు సంఘం జిల్లా అధ్యక్షురాలు ఎస్‌కె.చాంద్ బేగం అధ్యక్షత వహించగా, గౌరవ అధ్యక్షులు ఎ.కమల, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆళ్ల ఉమాదేవి పాల్గొని మాట్లాడుతూ వెలుగు డిపార్ట్మెంట్‌లో పనిచేస్తున్న డ్వాక్రా వివోఏలకు మూడు సంవత్సరాల కాల పరిమితి సర్క్యులర్‌ను 2019లో గత వైసిపి ప్రభుత్వం (మిగతా 2లో)



సభలో మాట్లాడుతున్న డాక్టర్ సశ్రీ

నాగరిక సమాజానికి పుస్తకమే వెన్నెముక : సశ్రీ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నాగరిక సమాజానికి పుస్తకమే వెన్నెముకని అసిస్టెంట్ ప్రొఫెసర్, రచయిత డాక్టర్ సశ్రీ అన్నారు. అయితే ప్రస్తుతం పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కొత్తగా గ్రంథాలయాలు ఏర్పాటు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ పుస్తక వారోత్సవాల్లో భాగంగా విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యాన బుధవారం "గ్రంథాలయాలు - సమాజం" అన్న అంశంపై సొసైటీ హాలులో నిర్వహించిన సభలో సశ్రీ మాట్లాడుతూ నేటి సమాజంలో యువత పాఠ్యపుస్తకాలకే పరిమితమవుతోందని, విజ్ఞాన భాండాగారాలు ఉన్న గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవడంలేదని అన్నారు. తమలో ఉన్న సజనాత్మక శక్తికి పదును పెట్టడంలేదన్నారు. ప్రభుత్వాలు కూడా గ్రంథాలయాలను నిర్లక్ష్యం చేస్తున్నాయని, ఇది నాగరిక సమాజానికి ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేశారు. జికెఆర్ పోలవరపు సాంస్కృతిక సమితి అధ్యక్షులు గోళ్ల నారాయణరావు అధ్యక్షోపన్యాసం చేస్తూ ఉన్న కొద్దిపాటి గ్రంథాలయాలకు కూడా నేటికాలంలో విద్యార్థులు ఆశించిన సంఖ్యలో రావడం లేదన్నారు. గ్రంథాలయాలకు పూర్వ వైభవం రావాలని లక్ష్మి ఆకాంక్షించారు. విజయవాడ బుక్‌ఫెస్టివల్ సొసైటీ కార్యదర్శి, ప్రజాశక్తి బుక్‌హౌస్ జనరల్ మేనేజర్ వి.లక్ష్మయ్య స్వాగతం పలికారు. ప్రచురణకర్తలు పల్లవి వెంకటనారాయణ, జెపి పబ్లికేషన్స్ ప్రసాద్, దివి కుమార్, అధ్యాపకులు డాక్టర్ గుమ్మా సాంబశివరావు, డాక్టర్ పేరిశెట్టి శ్రీనివాసరావు, సుంకర నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

సూరాయపాలెంలో బొడ్రాయి ప్రతిష్ట

ప్రజాశక్తి - గొల్లపూడి : విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి శివారు సూరాయిపాలెం గ్రామంలో బుధవారం బొడ్రాయి మహోత్సవం నిర్వహించారు. ఉదయం 9.45 గంటలకు నవధాన్యాలు, వెండి బంగారం వేసి ప్రతిష్ఠించారు. ఈ ఉత్సవాన్ని ఈనెల 18 నుండి 20వ తేదీ వరకు గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం జరిగిన అన్న ప్రసాద కార్యక్రమంలో టిడిపి నాయకులు బొమ్మ సాని సుబ్బారావు, టిడిపి కూటమి నేతలు పాల్గొన్నారు.



కిశోరి వికాసం.. బాలిక బంగారు భవిష్యత్తుకు పునాది

ఇన్చార్జి కలెక్టర్ డాక్టర్ నిధి మీనా

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : కిశోరి వికాసం-2 కార్యక్రమం బాలికల బంగారు భవిష్యత్తుకు పునాది వేస్తుందని ఎన్‌టిఆర్ జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా అన్నారు. బుధవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కిశోరి వికాసం-2 కార్యక్రమాన్ని ప్రారంభించడంతోపాటు క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కిశోరి వికాసం పోస్టర్లను ఆవిష్కరించి, ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా నిధి మీనా మాట్లాడుతూ ఉజ్వలమైన, ఆరోగ్యకరమైన, సాధికారత దిశగా 'ఆమె' వేసే అడుగుకు సమష్టి కషితో చేయూతనిద్దామన్నారు. కిశోరి వికాసం పునఃప్రారంభం రాష్ట్రంలోని ప్రతి బాలిక భవిష్యత్తును మెరుగుపరచడానికి ఓ మంచి అవకాశమని పేర్కొన్నారు. ప్రతి బాలిక తన పూర్తి సామర్థ్యాన్ని తెలుసుకోగలిగేలా.. సమగ్రాభివద్ధిని సొంతం చేసుకునేలా ఈ కార్యక్రమం ద్వారా చేయూతనివ్వనున్నట్లు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు, ఎన్‌జీవోల



సమన్వయంతో కార్యక్రమం పునఃప్రారంభమైందని, 11-18 ఏళ్ల బాలికలకు విద్య, ఆరోగ్యం, భద్రత, ఆర్థిక స్వావలంబను మెరుగుపరచడం ఈ కార్యక్రమం లక్ష్యమని పేర్కొన్నారు. జిల్లా న్యాయ సేవల అథారిటీ (డీఎల్ఎస్ఏ) సెక్రటరీ రామకృష్ణ మాట్లాడుతూ కిశోరి బాలికలకు సరైన విజ్ఞానం అందించి.. జీవితంలో అన్ని విధాలా ఎదిగేందుకు ప్రతిఒక్కరూ కషిచేయాల్సిన అవసరముందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా, శిశు అభివద్ధి అధికారి జి.ఉమాదేవి, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, ఇంటర్మీడియెట్ విద్య అధికారి సి.శివ సత్యనారాయణరెడ్డి, మార్పు ట్రస్ట్ ఆర్.సూయజ్, స్కిల్ డెవలప్‌మెంట్ జెడ్‌డీఎం సుమలత, యోగా ట్రైనర్ శిరీష, డిప్యూటీ డీఎంహెచ్‌వో డా. ఇందుమతి పాల్గొన్నారు.

డిసెంబర్ 15 వరకు బ్రూసెల్లోసిస్ టీకా

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఆడ పశువుల్లో గర్భస్రావానికి, మగ పశువుల్లో కీళ్ల వాపులు, వంధ్యత్వానికి కారణమయ్యే బ్రూసెల్లోసిస్ వ్యాధి నియంత్రణకు డిసెంబర్ 15 వరకు బ్రూసెల్లోసిస్ టీకా కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన పోస్టర్లను కలెక్టర్ కార్యాలయంలో బుధవారం ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా.. పశు సంవర్ధక శాఖ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. పశువుల నుంచి మనుషులకు సోకే గుణం కూడా ఈ వ్యాధికి ఉందని, పశు వ్యాధుల నియంత్రణ కార్యక్రమం ద్వారా 4 - 8 నెలల వయసు ఆడ దూడలకు టీకా వేస్తారని పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ ఎం.హనుమంతరావు వివరించారు. ఒకసారి టీకా వేస్తే జీవితంలో మరెప్పుడూ వ్యాధి రాదని పేర్కొన్నారు. పాడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డివిజనల్ డిప్యూటీ డైరెక్టర్ డా. గోపీచంద్, సీడీవో వెంకటేశ్వరరావు, డా. మనోజ్, జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాల్లో విజేతలకు బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి - విజయవాడ : గవర్నరుపేటలోని ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో బుధవారం 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక కార్పొరేటర్ నెలిబండ్ల బాలస్వామి, కష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వేములపల్లి రవికుమార్, విజయవాడ ఆర్ట్స్ సొసైటీ అధ్యక్షులు కొలుసు సుబ్రహ్మణ్యం, ఠాగూర్ గ్రంథాలయ అధికారిణి కె.రమాదేవి, సిబ్బంది ధనలక్ష్మి, రమేష్, రాంబాబు, కుమార్, ఫణి పాల్గొన్నారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థినీ



చిత్తరంజన్ లైబ్రరీలో...

ఠాగూర్ లైబ్రరీలో...



విద్యార్థులకు అతిథులు బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు గ్రంథాలయ పాల్గొన్నారు. అలాగే సత్యనారాయణపురంలోని చిత్తరంజన్ గ్రేడ్ 2 శాఖ గ్రంథాలయంలో వారం రోజులపాటు నిర్వహించిన వారోత్సవాలు బుధవారంతో ముగిసాయి. బుధవారం జరిగిన కార్యక్రమంలో 33వ డివిజన్ కార్పొరేటర్ శర్వాణి మూర్తి, శారద జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లుక్కా శ్రీధర్, గ్రంథాలయ అధికారి పి.సంపత్ కుమార్, రిటైర్డ్ లెక్చరర్ బి.సావిత్రి, ప్రశాంతి స్కూల్ హెచ్ఎం షర్మిల, రిటైర్డ్ సాఫ్ట్వేర్ ఉద్యోగి ఆర్ శ్రీనివాసులు, విద్యావేత్త బి.వినోద్ కుమార్, కేకే ప్రణీత పాల్గొన్నారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన చిత్రలేఖనం, వ్యాసరచన, క్విజ్, దేశభక్తి గీతాలు లెమన్ అండ్ స్పూన్ , జానపద గీతాలు నత్య పోటీలు, తదితర పోటీల్లో విజేతలకు అతిథులు బహుమతులను, ప్రశంసా పత్రాలను అందజేశారు.

మొదటిపేజీ తరువాయి

మూడేళ్ల కాల పరిమితి సర్క్యులర్ రద్దు చేయండి

తీసుకొచ్చిందన్నారు. దీనివల్ల గత 15 సంవత్సరాలకుపైగా ఇదే ఉపాధిపై ఆధారపడిన విఓఏల కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు. ఈ వయసులో వేరే ఉపాధి దొరకటం కష్టమని గత ప్రభుత్వానికి అనేకసార్లు విన్నపాలు, నిరసనలు, ఆందోళన ద్వారా తెలియజేశామన్నారు. ఈనేపథ్యంలో ఆ సర్క్యులర్ అమలును నిలిపివేసిందన్నారు. దీనిపై ఎన్నికలకు ముందు విజయవాడ ధర్నా చౌక్‌లో పెద్దఎత్తున ఉద్యమం చేస్తున్న సమయంలో టిడిపి కూటమి నేతలు వచ్చి తాము అధికారంలోకి వస్తే ఈ సర్క్యులర్‌ను రద్దు చేస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. అయితే ఇచ్చిన హామీ ప్రకారం సర్క్యులర్‌ను రద్దు చేయకపోగా, ఇటీవల రాష్ట్ర గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మూడేళ్ల కాల పరిమితి సర్క్యులర్ ఆధారంగా, మూడేళ్లు పూర్తయిన విఓఏను మార్చుకోవచ్చని పత్రికా ముఖంగా ప్రకటనలు చేయడం సరికాదన్నారు. దీంతో రాష్ట్రంలో అనేక మందిని, ఎన్టీఆర్ జిల్లాలో సుమారు 200 మందిని తొలగించారన్నారు. టిడిపి ఇచ్చిన హామీ ప్రకారం సర్క్యులర్ రద్దు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. నూతనంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా విఓఏలు రాజకీయ వేధింపులకు, అక్రమ తొలగింపులకు గురవుతున్నారని అన్నారు. ఎన్టీఆర్ జిల్లాలో కూడా అనేక చోట్ల అక్రమంగా తొలగించారని, మరి కొంతమందిని తొలగించడానికి జాబితా తయారుచేసి, ఉద్యోగం నుండి తొలగిపోవాలని రాజకీయంగా ఒత్తిడి చేస్తున్నారని చెప్పారు. ఇటువంటి వేధింపులను మానుకోవాలన్నారు. తొలగింపునకు గురైన విఓఏలు హైకోర్టును ఆశ్రయించగా, తొలగించిన వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కోర్టు ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. అయినా జిల్లా అధికారులు హైకోర్టు ఉత్తర్వులను అమలు చేయడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా కోర్టు ఉత్తర్వులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. వేతనాలు రాక విఓఏలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. నేటికి నాలుగు నెలలుగా గౌరవ వేతనం అందలేదన్నారు. అత్యధికమంది రోజువారి పనులు చేసుకోవడానికి, మొబైల్ యాప్స్ నిర్వహణకు, మొబైల్ రీఛార్జ్ చేసుకోలేని పరిస్థితి ఉందని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా తక్షణమే స్పందించి బకాయి వేతనాలు చెల్లించాలని కోరారు. ఆర్థిక ఇబ్బందుల నుండి విఓఏల కుటుంబాలను ఆదుకోవాలని, విఓఎల మూడేళ్ల కాల పరిమితి సర్క్యులర్ రద్దు చేయాలని, తొలగించిన వారిని విధుల్లోకి తీసుకోవాలనే హైకోర్టు ఉత్తర్వులు అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న నాలుగు నెలల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని కోరారు. రాజకీయ వేధింపులు, తొలగింపులు ఆపాలని, మహిళా మార్టులలో డ్వాక్రా సభ్యుల నుండి బలవంతపు కొనుగోలు, డబ్బులు వసూలు ఆపాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తమ ఆందోళన పోరాటాన్ని ఉదతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం డిఆర్ఓకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎ.వెంకటేశ్వరరావు, కార్యదర్శి ఎన్.సిహెచ్.శ్రీనివాస్, విఓఏ యూనియన్ నాయకులు పి రోజా, వి.దేవి, కె.సుమలత తదితరులు పాల్గొన్నారు.

పిహెచ్‌సిల నిర్వహణపై శ్రద్ధ పెట్టాలి

ప్రోగ్రాం అధికారులు బుధవారం జిల్లాలో అన్ని పిహెచ్‌సిలను క్లస్టర్ల వారి సందర్శించి, రోగులకు అందిస్తున్న వైద్య సేవలు వైద్య పరీక్షలు, పీహెచ్‌సి ల నిర్వహణ, అందుబాటులో గల మందులు, వైద్య సేవలు గురించి కమిషనర్‌కు వివరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ పద్మావతి, కమిషనర్ కార్యాలయం చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ గణపతి, డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ జి.గీతాబాయి, వివిధ వైద్య విభాగాల ప్రోగ్రాం అధికారులు, జిల్లాలోని పిహెచ్‌సిల వైద్యాధికారులు, రాష్ట్రస్థాయి మెడికల్ ఐటి టీం సభ్యులు పాల్గొన్నారు.

డాక్యుమెంట్స్ పోయినవి

ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం జగ్గయ్యపేట పట్టణానికి చెందిన మిట్టపల్లి వినూత్న, భర్త రమేష్ అనే నాకు పాస్‌పోర్టు కలదు. పాస్‌పోర్టు నెంబర్. పి ఓ **262983** నేను జగ్గయ్యపేట నుండి చిల్లకల్లు గ్రామానికి స్కూటీపై వెళ్ళుచుండగా చిల్లకల్లు పోలీస్ స్టేషన్ లిమిట్స్ లో పోయినవి. పాస్‌పోర్టు ఎంత వెతికినా కనిపించలేదు. సదరు పాస్‌పోర్టు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది ఫోన్ నెంబర్ ను సంప్రదించగలరు.

ఇట్లు
మిట్టపల్లి వినూత్న భర్త రమేష్
ఫోన్ నెంబర్: 70933 38053.

IN THE COURT OF THE HON□BLE III ADDL. JUNIOR CIVIL JUDGE AT VIJAYAWADA
O.S. NO. 1197/2015

Between :
1) Tirumala Rani, Age :58 yrs, W/o (Late) Seetharamaiah
2) Tirumala Naresh, Age: 40 yrs, S/o (late) Seetharamaiah
the bore two parties addresses same R/o D.no. 61-3/2-5/5A, Flot No.20, Balaji Nagar, Vijayawada-13.
.... Petitioner / Plaintiffs
And
1) Gurrala Usha W/o Anil Kumar, age 30 yrs, R/o Auto Nagar Gate, Vijayawada
2) Avula Srinu, age : 42 yrs, S/o (Late) Venkateswara Rao,
3) M. Uma, W/o M.V.V. Prasad, D/o (late) Avula Venkateswara Rao, Hindu, age 55 yrs, R/o D.No. 61-3/1-6/6, Kotha Anjaneya Swamy Road, Balaji Nagar, Krishna Lanka, Vijayawada - 520013.
4) Sravanam Devi, age : 51 yrs, W/o Venu, D/o (Late) Avula venkateswara Rao.
5) Avula Vijaya W/o (Late) Prasad, age : 45 yrs,
6) Avula Geetha Sree, age 18 yrs, D/o (Late) Prasad
7) Avula Rashma Sree, age 18 yrs, D/o (Late) Prasad,
.... 2 to 8 Defendents / Respondents
the above respondents 3, 5, 6, 7, 8 are all R/o D.No. 61-3/2-5/6, Uddhagin Gawaiah Street, Balaji Nagar, Krishna Lanka, Vijayawada-13.

పైన వున్న దావాలో మీ హాజరు నిమిత్తం ది.26-11-2024వ తేదీన వాయిదా వున్నది. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు ప్రతివాదులు అయిన మీరు స్వయంగా కానీ మీ అడ్వకేటు ద్వారాగానీ సదరు హైకోర్టు ఎదుట హాజరయి మీకు గల అభ్యంతరములు తెలియజేయ గలరు. లేని యెడల పరోక్షంగా తీర్మానం జరుగునని తెలియ జేయటం అయినది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదాతేది : 26-11-2024
విజయవాడ — కె.అన్నారావు,
ది.20-11-2024 — వాది తరపు న్యాయవాది,
డోర్ నెం. **26-26-16**, ఎన్.ఆర్.పి.రోడ్డు,
గాంధీనగర్, విజయవాడ-3.
ఫోన్ : **0866 - 2577124**
సెల్ : **8978256124, 9440849124**

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P.No : 37/2021
in
O.S.No : 118/2019

లంకిరెడ్డి కొండారెడ్డి ..డి.హెచ్.ఆర్ / వాది
వర్సస్
గడ్డం సాంబశివారావు ..జె.డి.ఆర్ /ప్రతివాది
టు,
జె.డి.ఆర్ / ప్రతివాది చిరునామా
గడ్డం సాంబ శివారావు తండ్రి సుబ్బారావు,
రియల్ ఎస్టేట్ వ్యాపారం, బ్రిడ్జి దగ్గర,
గుడివాడ, క్రిష్ణా జిల్లా

పై నెంబరు అమలు అర్జీలో నీకు కోర్టు నుండి నోటీసు పంపినను నీవు తీసుకోనందున, నీకు ప్రకటన ద్వారా తెలియజేయడము ఏమనగా, పై అమలు అర్జీ నందు నీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తేదీ 28-11-2024న ఉదయం గం 10-30 నిమిషాలకు పై కోర్టు వారి ఎదుట నీవు స్వయముగా గాని లేదా నీ వకీలు గారి ద్వారా గాని హాజరై నీ ఆక్షేపణలు వుంటే తెలుపుకోవలసినది. లేనిచో నీ పరోక్షమున తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ : 28-11-2024
స్థలం : గిద్దలూరు — ఇట్లు
పిడతల రాజశేఖర్ రెడ్డి,
డి.హెచ్.ఆర్ / వాది తరుపు అడ్వకేట్,
గిద్దలూరు
సెల్ : 9948897433

గన్నవరంలో అక్రమ కట్టడాలు తొలగింపు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం ఆంజనేయస్వామి గుడి ఎదురుగా దావాజీగూడెం పరిధిలో వైసిపి నాయకుడు గొంది పరంధామయ్యకు చెందిన భూమిలో అక్రమంగా నిర్మించిన మిత్రా దాబా హోటల్, కిడ్స్ జోన్, క్రికెట్ ట్రైనింగ్ సెంటర్‌లను బుధవారం అధికారులు పడగొట్టించారు. ఏడాది క్రితం సంవత్సరం కోట్లాది రూపాయలతో నిర్మించిన ఈ వ్యాపార సంస్థలకు సిఆర్‌డిఏ నుంచి ఏ విధమైన అనుమతులు లేవని అధికారి శివలీల తెలిపారు. వాగు పోరంబోకులో మిత్రా దాబా హోటల్ కట్టారని తహసీల్దార్ శివయ్య చెప్పారు. వ్యవసాయ భూమిని మార్పు చేసి వ్యాపార సంస్థలు కట్టినందుకు ల్యాండ్ కన్వర్షన్ చెల్లించాల్సి ఉండగా అదీ కట్టలేదని తెలిపారు. ఈ క్రమంలో అధికారులు అక్రమ కట్టడాలను తొలగించాలని పలుమార్లు సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేసిన వారు స్పందించలేదని బుద్ధవరం పంచాయతీ కార్యదర్శి సరోజిని తెలిపారు. ఈ నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కట్టడాలను పడగొట్టించినట్లు చెప్పారు. కోట్ల రూపాయల విలువైన ఆస్తిని పడగొట్టించారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటన గన్నవరం ప్రాంతంలో సంచలనం కలిగించింది. జాతీయ రహదారి వెంబడ అక్రమ నిర్మాణాలు చేసిన వారు భయాందోళన చెందుతున్నారు.





బస్సులు ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ వెంకట్రావు

నూతన బస్సులు ప్రారంభం

ప్రజాశక్తి-గన్నవరం : ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. బుధవారం సాయంత్రం గన్నవరం బస్ డిపో నుండి తిరుపతి, జగల్దాపూర్ రూట్‌లకు నూతన బస్సు సర్వీస్ లు ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఊపి బస్సులను ఎమ్మెల్యే యార్లగడ్డ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికుల రద్దీ దృష్ట్యా రానున్న రోజుల్లో మరిన్ని సర్వీసులను కూడా అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. అతి త్వరలో మల్లవల్లి పారిశ్రామిక వాడలో అశోక్ లే లాండ్ కంపెనీ ప్రారంభం కానుందని వేల మందికి ఉద్యోగ అవకాశాలతో పాటు నూతన బస్సులు తయారీ మొత్తం ఇక్కడే జరగనుందని వెల్లడించారు. ఏపిఎస్ఆర్టీసి చైర్మన్ శ్రీ రెడ్డి అప్పల నాయుడు, ఏపిఎస్ ఆర్టీసి కృష్ణ డిపిటివో వాణిశ్రీ , డిపో మేనేజర్ శివాజీ , నాయకులు దొంతు చిన్న, దయాల రాజేశ్వరరావు, జాస్తి వెంకటేశ్వరరావు, వెంకట కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

బాలికలకు శక్తి టీం అవగాహన

ప్రజాశక్తి - గుడివాడ : విద్యార్థినిలతో ఎవరైనా అసభ్యకరంగా మాట్లాడటం, అనైతికంగా ఇబ్బందులకు గురి చేసినా వెంటనే శక్తి టీమ్‌కు తెలియజేయాలని 1టౌన్ శక్తి టీమ్ పోలీసులు గూడపాటి శిరిషా, నాగమణిలు అన్నారు. బుధవారం కృష్ణాజిల్లా ఎస్పీ గంగాధరరావు ఆదేశాల మేరకు గుడివాడ ఇన్‌చార్జి డిఎస్పి ఎండి అబ్దుల్ సుభాన్ పర్యవేక్షణలో 1టౌన్ సిఐ కె శ్రీనివాస్ ఆధ్వర్యంలో 1టౌన్ పరిధిలోని మహిళా కళాశాల, ఇతర పాఠశాలల బాలికలు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, ఆకతాయి చర్యలను కట్టడి చేసేందుకు శక్తి టీమ్స్ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందన్నారు. అలాగే డయల్ నెంబర్ 112కు ఫిర్యాదును చేయవచ్చన్నారు.

పశువులకు టీకాలు

ప్రజాశక్తి-నాగాయలంక : మండలంలోని వక్కపట్లవారిపాలెం పంచాయతీ పరిధిలో గల పశువులకు మండల పశువైద్యాధికారి డాక్టర్ సాయి మౌనిక టీకాలు వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సాయి మౌనిక మాట్లాడుతూ 4 నుండి 8 నెలలు వయసు నిండిన పెయ్యి దూడలకు ఈసుకుపోయే వ్యాధి నివారణ చర్యలో భాగంగా ప్రతి ఒక్కరూ ఆ టీకాలను వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమం మండలంలో గల ప్రతి పంచాయతీలో జరుగుతుందని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సర్పంచ్ అంబటి శ్యాం ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.



పిహెచ్‌సి పరిశీలిస్తున్న కమిషనర్ వాకటి కరుణ

గుడ్లవల్లేరు పిహెచ్‌సి సందర్శన

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కమిషనర్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ వాకటి కరుణ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఐపి, ఓపి అన్ని రికార్డులు పరిశీలించారు. పిహెచ్సి పనితీరు బాగానే ఉందని సంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్‌సిడి, సిడి సర్వే ఆర్‌బిఎస్‌కే స్క్రీనింగ్ గురించి పలు సూచనలను చేశారు. జిల్లా అధికారి గీతా బాయ్, డాక్టర్ ఎన్ గోపాల్ నాయక్, డాక్టర్ ఎమ్ యశస్విని, సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

- వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి-చల్లపల్లి : స్థానిక శాఖా గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా సర్పంచ్ పైడి పాముల కృష్ణకుమారి అధ్యక్షతన ముగింపు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి పి వెంకటేశ్వరరావు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులు అవార్డు గ్రహీత కైతేపల్లి దాస్ అడప గురవయ్య ఎంపీపీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి వాసుదేవరావు, లక్ష్మీపురం తెలుగు , పండిట్ నాగరాజు, ఆర్యవైశ్య ఆధ్యాత్మిక చైర్మన్ మిస్సం శెట్టి గుప్తా పాల్గొని విద్యార్థి విద్యార్థులకు బహుమతులు అందించారు.

గ్రంథాలయ వారోత్సవాల్లో 'విద్యాలయ' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి – గుడివాడ : స్థానిక షా గులాబ్ చంద్ ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా విద్యాలయ విద్యార్థులు వివిధ కేటగిరీల్లో పలు బహుమతులు సాధించారు. బుధవారం ఈ మేరకు విజేతలకు గన్నవరం ఎయిర్పోర్ట్ అభివృద్ధి కమిటీ సభ్యుడు కామేపల్లి తులసిబాబు, గుడివాడ మండల విద్యాశాఖ అధికారి కె.బాలాజీ, గ్రంథాలయ అధికారి బీరం శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశారు. వివిధ క్యాటగిరిలో విజేతైన మూడేడ్ల పూర్ణశ్రీ పునీత్, అడపా నితిన్, చెన్ను అభినవ్, పసుపులేటి నితీష్, మన్యం సాయిఅక్షర, ఈదే పునీత్, మట్లపూడి సిరితేజస్వి, తుమ్మలచెర్ల దామినిశ్రీజ, కోరపల్లి రూపిరిషిత, పోలుబోయిన శ్రావణి, భత్తుల హాసినిప్రియ, మజ్జి జోషికామనిలకు బహుమతులు అందజేశారు. బహుమతులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ బొప్పన విజయభాస్కర్, శాంతిలు అభినందించారు.



గుడివాడలో 'విద్యాలయ' విజేతలను అభినందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-ఉంగుటూరు : మండలంలోని ఆత్కూరు గ్రామంలో నిర్వహించిన ముగింపు సభలో ఎంపిపి వడ్లమూడి సరోజని హాజరై మాట్లాడారు. గ్రామ ప్రముఖులు ఎ రంగనాధం, మాజీ ఎంపిటిసి ఆర్వేపల్లి సింహాచలం,గ్రందాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు రామ్ కిరణ్ పాల్గొన్నారు. ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక గ్రేటు2 శాఖా గ్రంథాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చాపరాల బాలాజీ పాల్గొన్నారు. గత వారం రోజులుగా విద్యార్థులకు నిర్వహించిన వివిధ ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు నిమ్మగడ్డ శశికళ, వి విమలాదేవి, కృష్ణ స్వామి, గ్రంధాల అధికారిని తదితరులు పాల్గొన్నారు. ప్రజాశక్తి-పమిడిముక్కల : గ్రంథాలయాలు కదిలే దేవాలయాలని పమిడిముక్కల గ్రామ సర్పంచ్ ముల్లపూడి సునీత అన్నారు. బుధవారం మండలంలోని మేడూరు అగ్గిపర్రు, గురజాడ, కపిలేశ్వరపురం గ్రంథాలయాల్లో వారోత్సవాల ముగింపు సందర్భంగా విద్యార్థులకు బహుమతులు అందించారు. టిడిపి సీనియర్ నాయ కులు పానుమ, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ప్రసాదరావు, బొబ్బ లావణ్య, సుబ్బారావు, ప్రతాప్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు. ప్రజాశక్తి-తోట్లవల్లూరు : జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా వారోత్సవాల పోటీ పరీక్షలలో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులు ప్రదానం బుధవారం స్థానిక గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి బాబురావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా గ్రామ పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ సునీల్ , గ్రామ సచివాలయ సిబ్బంది విచ్చేసి విద్యార్థులకు బహుమతులు అందచేసారు. మొత్తం తోట్లవల్లూరు పాఠశాలల నుండి 45 మంది బహుమతులు గెలుచుకున్నారు. ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు మంత్రి కొల్లు రవీంద్ర సతీమణి కొల్లు నీలిమ అన్నారు. 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా స్థానిక ఈడేపల్లి శాఖా గ్రంథాలయంలో బుధవారం ముగింపు సభ కార్యక్రమానికి హాజరైన నీలిమ మాట్లాడుతూ గ్రంథాలయాలు మరలా జీవం పోసుకుంటున్నందుకు సంతోషంగా ఉందన్నారు. కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రె పాటి గోపీచంద్, 45వ డివిజన్ టిడిపి ఇంఛార్జి పి. వి. ఫణి కుమార్, గ్రంథాలయ నిర్వాహకురాలు కోన వెంకటేశ్వరమ్మ, 45వ డివిజన్ సచివాలయం సిబ్బంది, ప్రముఖ మహిళా న్యాయవాది అజ్మీతునిస, కొట్టే వెంకటేశ్వరరావు పోతన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ప్రజాశక్తి-అవనిగడ్డ : నిరంతరం పుస్తక పఠనం ద్వారా జ్ఞానం వికసిస్తుందని నియోజకవర్గ యువ నాయకులు మండల వెంకట్రావు తెలిపారు. అవనిగడ్డలోని ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో వెంకట్ రామ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్య క్రీడ వకత్వం వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ ఉత్సవాలకు జాతీయ నాయకుల వేషాధనలో వచ్చిన బాలబాలికలకు బహుమతులు అందజేశారు. టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరు వెంకటేశ్వరరావు, ఎంపీపీ తుంగల సుమతీ దేవి, తాసిల్దార్ కే నాగమల్లేశ్వరరావు, ఎల్‌వసి బ్రాంచ్ మేనేజర్ ఆకుల హరిప్రసాద్, దివిసీమ లలిత కళా సమితి ప్రధాన కార్యదర్శి కోనపరెడ్డి చంద్రశేఖర్, గ్రంథాలయ అధికారి జే ప్రభుదాస్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



మృతుడు మణికంఠ

ప్రజాశక్తి-ఉంగుటూరు : రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతిచెందిన సంఘటన పెద్దవుటపల్లి జాతీయ రహదారిపై బుధవారం జరిగింది. పోలీ సులు తెలిపిన వివరాల ప్రకారం స్ప్లెండర్ బైక్‌పై జంగారెడ్డి గూడెం నుంచి విజయవాడ వైపు వస్తున్న మణికంఠ (35) అనే యువకుడు పెద్దావుటపల్లి వద్దకు రాగానే రోడ్డుపై ఆగి ఉన్న లారీని ఢీకొన్నాడు. దీంతో తలకి, శరీరానికి బలమైన దెబ్బలు తగలడంతో ఘటన స్థలంలోనే మృతిచెందాడు. ఆత్కూరు పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గన్నవరం ఏరియా ఆసుపత్రికి తరలించారు. తలకి ఎల్మెట్ ధరించి ఉంటే ప్రాణాపాయం తప్పి ఉండేదని, అందుకే ప్రయాణ సమయంలో ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఆత్కూరు ఎస్ఐ చావా సురేష్ అన్నారు.

బస్సు ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-ఉయ్యూరు : ద్విచక్రవాహనాన్ని ఆర్టీసీ అద్దెబస్సు ఢీకొని వ్యక్తి మరణించిన సంఘటన బుధవారం రాత్రి విజయవాడ– మచిలీపట్నం జాతీయ రహదారిపక్కన గండిగుంటవద్ద సర్వీసురోడ్డుపై జరిగింది. ఉయ్యూరు పట్టణ పోలీసుల వివరాల ప్రకారం గండిగుంట ఆనందపురం ఒకు చెందిన కర్రా రాంబాబు (54) ద్విచక్రవాహనంపై ఉయ్యూరు నుండి ఇంటికి వెళ తుండగా నాగాయలంక నుండి విజయవాడ వెళుతున్న బస్సు ఢీకొని అక్కడిక్కడే మృతి చెందాడు. కూలి పనులు చేసుకుని జీవనం గడుపుతున్న రాంబాబుకు భార్య, చిన్న పాప, బాబు ఉన్నారు. ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్య శాలకు తరలించి కేసునమోదు చేశారు.

అక్కినేని భవానీకి నివాళి



ప్రజాశక్తి-పమిడిముక్కల : అక్కినేని భవాని (74) మరణం బాధాకరమని అగ్గిపర్రు గ్రామ సర్పంచ్ కోట మనిరాజు అన్నారు. బుధవారం మండలంలోని అగ్గిపర్రు గ్రామంలో వైసిపి నాయకులు, అగ్గిపర్రు కోపరేటివ్ బ్యాంక్ మాజీ చైర్మన్ అక్కినేని సతీష్ మాతృమూర్తి భవానీ మృతిచెందారు. ఆమె మృతదేహానికి మాజీ ఎంపీపీ సొంటి వెంకటేశ్వరరావు, కో ఆప్షన్ సభ్యులు దీనాయత్ అలీ, వైఎస్ఆర్ పార్టీ మండల అధ్యక్షులు ఎలమంచిలి గణేష్, నాయకులు నివాళులర్పించారు.

కార్మికులకు వేతనాలు చెల్లించాలని నిరసన

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : మచిలీపట్నం మున్సిపల్ అవుట్సోర్సింగ్ కార్మికులకు ప్రతి నెల మొదటి వారంలోనే వేతనాలు చెల్లించాలని ఏపీ. మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూ నియన్ (సిఐటియు) కృష్ణాజిల్లా గౌరవ అధ్యక్షులు బూర. సుబ్రహ్మణ్యం మున్సిపల్ అధికారులను డిమాండ్ చేశారు. బుధవారం మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ వద్ద మచిలీపట్నం కాంట్రాక్ట్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) మచిలీపట్నం కమిటీ ఆధ్వర్యంలో మచిలీపట్నం మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని నిరసన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రతినెలా మొదటి వారంలోనే అందించాల్సిన వేతనం గత ఆరు నెలల నుండి 15 లేదా 20 తేదిలో అందిస్తున్నారని, దీంతో కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. మచిలీపట్నం మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులకు మొదటి వారంలోనే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. యూనియన్ గౌరవ అధ్యక్షురాలు సిహెచ్ బుల్లెమ్మ మాట్లాడుతూ మచిలీపట్నం మున్సిపాలిటీలో కార్మికులకు పనికి సంబంధించిన పనిముట్లు కూడా సకాలంలో అందించని పరిస్థితి ఉందన్నారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి డి నాగమల్లేశ్వరరావు, యూనియన్ ఉపాధ్యక్షులు టి వెంకటేశ్వరరావు, కమిటీ సభ్యులు సంతోష్‌రావు, కే ఉమా, చలం వీరమ్మ, సంగం రెడ్డి దుర్గాభవాని పాల్గొన్నారు.

యుటిఎఫ్ జిల్లా మహాసభ కరపత్రాలు ఆవిష్కరణ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: జగ్గయ్యపేటలోని టీచర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ కార్యాలయంలో యుటిఎఫ్ జిల్లా మహాసభల కరపత్రాన్ని బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జగ్గయ్యపేట మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అల్లిక నరసింహారావు, జి ముక్తేశ్వరరావు మాట్లాడుతూ ఈ నెల 24న విజయవాడలోని రాఘవయ్య పార్కు వద్ద గల మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రంలో జరగబోయే యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా స్వర్ణోత్సవ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు.


గంపలగూడెంలో...

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జె సుధానంద్, సహాధ్యక్షులు ఎం.కృష్ణయ్య, రత్న ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. **గంపలగూడెం:** యుటిఎఫ్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని గంపలగూడెం మండల అధ్యక్షులు పి ఏడుకొండలు కోరారు. ఈ మహాసభలకు సంబంధించిన గోడపత్రికలను స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జి కోటేశ్వరరావు, జిల్లా కౌన్సిలర్ కే రాధాకృష్ణ, పి కృష్ణయ్య, డేవిడ్‌రాజు తదితరులు పాల్గొన్నారు. **తిరువూరు:** యూటీఎఫ్ ఎన్టీఆర్ జిల్లా ప్రథమ మహాసభల కరపత్రాలను స్థానిక యూటీఎఫ్ భవనంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు బి.ప్రమీల, పి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **నందిగామ:** నందిగామ యుటిఎఫ్ ఆఫీసులో కరపత్రాలను నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నందిగామ యుటిఎఫ్ అధ్యక్షుడు బెనర్జీ, ప్రధాన కార్యదర్శి


జగ్గయ్యపేటలో...

నరసింహారావు, జిల్లా కార్యదర్శి బి రమణయ్య, రాష్ట్ర కౌన్సిలర్ గంగరాజు తదితరులు పాల్గొన్నారు. **కంచికచర్ల:** మండలంలోని పెండ్యాలలో బుధవారం స్కూల్ కాంప్లెక్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా మహాసభల ఆహ్వాన పత్రికను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు పులి శ్రీనివాసరావు, జిల్లా కౌన్సిలర్ కె.ఫనీంద్ర కుమార్, కంచికచర్ల మండల కార్యదర్శి మల్లారపు రామారావు తదితరులు పాల్గొన్నారు.



టయోట షోరూమ్ ప్రారంభం

ప్రజాశక్తి-గొల్లపూడి: గొల్లపూడి బైపాస్ రోడ్డులో పృథ్వి టయోట షోరూమ్‌ను చైర్మన్ ఎం.రమేష్‌బాబు తల్లిదండ్రులు మాలెంపాటి సత్యనారాయణ, అంజమ్మ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో షోరూం చైర్మన్ మాలెంపాటి రమేష్‌బాబు, మేనేజింగ్ డైరెక్టర్ ఎం.పృథ్వి గారు, షోరూం సిఇఒ పి.కిరణ్ కుమార్, జనరల్ మేనేజర్ భాను శ్రీనివాస్, విజయవాడ ఎంపి కేశినేని చిన్ని, మాజీ మంత్రి దేవినేని ఉమా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమేష్‌బాబు మాట్లాడుతూ పృథ్వి టయోట రాజమండ్రి, కాకినాడలలో ఏర్పాటు చేశామని, ఇప్పుడు విజయవాడలో నూతన షోరూమ్‌ను ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఈ నూతన షోరూమ్‌లో అత్యున్నత సదుపాయాలు, వాహనాల అమ్మకం అత్యున్నతమైన నాణ్యతా ప్రమాణాలు కలిగి ఉన్న సర్వీస్, స్పేర్స్ లభిస్తాయన్నారు.

జిఎస్‌టి పెంపు ఆలోచనను విరమించుకోవాలి

ప్రజాశక్తి-వన్‌టౌన్: జిఎస్టీపై ఒక శాతం అదనంగా పెంచుకునేందుకు అవకాశం కల్పించాలని కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్‌ను కోరిన ముఖ్యమంత్రి చంద్రబాబు తన ఆలోచనను వెంటనే విరమించుకోవాలని సీనియర్ రాజకీయ నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పటికే ధరల భారంతో ప్రజలు సతమతమవుతున్నారని, మళ్లీ జీఎస్టీని పెంచితే వస్తు సేవలు, ధరలు మరింత భారమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తంచేశారు. రాష్ట్రంలోని చిన్న , మధ్య తరహా పరిశ్రమలు తయారు చేసే వస్తువులు, సేవలపై జిఎస్టి భారం పెంపుదల ఆర్థిక అస్తవ్యస్తతకు దారితీసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రజల వాస్తవ స్థితిగతులను గమనించాలని ముఖ్యమంత్రిని కోరారు.

స్విమ్మింగ్ పోటీలకు కిరణ్ ఎంపిక

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఇటీవల గుంటూరు జిల్లా నరసరావుపేటలో జరిగిన స్కూల్ గేమ్ ఫెడరేషన్ అండర్ 19 ఇంటర్మీడియట్ స్థాయి



విద్యార్థుల స్విమ్మింగ్ పోటీలలో తమ కెబిఎన్ కళాశాల విద్యార్థి పి.కిరణ్ రాష్ట్రస్థాయి అండర్-19 పోటీలలో 100 మీటర్ల ఫ్రీ స్టైల్స్ స్విమ్మింగ్‌లో బ్రాంజ్ మెడల్ సాధించి, జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు కెబిఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కష్ణవేణి తెలిపారు. గుజరాత్ రాష్ట్రంలోని రాజ్ కోట్‌లో త్వరలో జరుగనున్న జాతీయస్థాయి స్కూల్ గేమ్ ఫెడరేషన్ పోటీల్లో అండర్ 19 స్విమ్మింగ్ విభాగంలో కిరణ్ ఆంధ్రప్రదేశ్ కు ప్రాతినిధ్యం వహిస్తుండటం తమ విద్యాసంస్థలకు గర్వకారణమని ఎస్‌కేపివి హిందూ హైస్కూల్స్ కమిటీ విద్యాసంస్థల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి. నారాయణరావు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థితో పాటు ప్రోత్సహించిన కళాశాల వ్యాయామ విభాగాధిపతి డి.హేమచంద్రరావును బుధవారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో సత్కరించి అభినందించారు.

శివస్వామికి సత్కారం

ప్రజాశక్తి-వన్‌టౌన్: షిరిడిలో అన్నదానం చేస్తూ సైకిల్ స్వామిగా



గుర్తింపు పొందిన శివస్వామిని పశ్చిమ ప్రాంతానికి చెందిన స్థానిక పెద్దలు బలివాడ శివకుమార్ పట్నాయక్ సత్కరించారు. ఈ సందర్భంగా పట్నాయక్ మాట్లాడుతూ షిరిడీలోనే కాకుండా కాశీలో కూడా సైకిల్‌స్వామి అన్నదానాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. అలాగే శ్రీశైలంలో కూడా అన్నదానం ప్రారంభిస్తున్నట్లు చెప్పారు.

ధ్యానంతో మానసిక ప్రశాంతత



ప్రజాశక్తి-వన్‌టౌన్: విద్యార్థులు ధ్యానంతో మానసిక ప్రశాంతతను పొందవచ్చని ప్రముఖ ఫిరమిడ్ ధ్యాన గురువు ఆర్ వెంకటేశ్వరరావు అన్నారు. పొట్టిశ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ సర్వీస్ స్పెక్ట్రమ్ క్లబ్ ఆధ్వర్యంలో 'శ్వాస మహా విజ్ఞానం' పేరుతో ధ్యాన శిక్షణా కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గురువు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఒత్తిడిని తగ్గించుకోవటం ద్వారా విద్యార్థులు ఎన్నో విజయాలను సొంతం చేసుకోవచ్చన్నరు. దానికి ధ్యానం అండగా ఉంటుందన్నారు. దష్టి కేంద్రీకరణకు ఉపయోగపడే పద్ధతులను వివరించారు. అలాగే నిత్యం కొంత సమయం ధ్యానానికి కేటాయించాలని తద్వారా జీవితంలో ఎన్న చక్కని అంశాలు చోటు చేసుకుంటాయన్నారు. కళాశాల కార్యదర్శి చిట్టా అమర్‌సుధీర్ మాట్లాడుతూ విద్యార్థులు ఒత్తిడిని ఎదుర్కొవంటానికి ధ్యానం చక్కని మార్గమన్నారు. కార్యక్రమంలో కళాశాల కోశాధికారి కాజా రాఘవయ్య, ప్రిన్సిపాల్ డాక్టర్ పీ శరవణకుమార్, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఏ పతంజలిశాస్త్రి, డాక్టర్ సురేష్ అధ్యాపకులు డాక్టర్ షేక్ అక్బర్ తదితరులు పాల్గొన్నారు.



న్యాయవాదులు విధుల బహిష్కరణ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: బెజవాడ బార్ అసోసియేషన్ న్యాయవాది గౌతమ్‌రెడ్డిపై పోలీసుల అక్రమ చర్యలను ఖండిస్తూ బుధవారం జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అన్నెపాగ సుందరరావు ఆధ్వర్యంలో న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బత్తుల వెంకటరామయ్య, కరణం నరసింహారావు, పసుపులేటి సత్య శ్రీనివాసరావు, కృష్ణయ్య, ఎం.ఆంజనేయులు, కె శ్రీనివాసరావు, రావూరి ప్రసాద్, పూల నాగరాజు, దాసరి నాగేశ్వరావు, కరిసే రత్న బాబు, శ్రీధర్, అశోక్, శేషకుమారి, అమ్ములు తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాలు, బ్యాగులు పంపిణీ

విజయవాడ: అంతర్జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా డాన్‌బాస్కో లెర్నింగ్ సెంటర్‌లో చదువుతున్న పిల్లలకు స్కూల్ బ్యాగులు, బుక్స్, స్టేషనరీ బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా నవజీవన్ బాల భవన్ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఫాదర్ నీలం రత్నకుమార్ మాట్లాడుతూ రేపటి తరంలో మంచి భవిష్యత్తుని చూడాలి అంటే చదువు వల్ల మాత్రమే సాధ్యం అవుతుందన్నారు. చదవాల్సిన సమయం లో సమయం వృధా చేసుకోకూడదన్నారు. ఫాదర్ మిల్కియర్ మాట్లాడుతూ ప్రతి పిల్లవాడు 25 సంవత్సరాలు ముందు కష్టపడితే తరువాత జీవితం సుఖంగా ఉంటుందన్నారు. ఈ



కార్యక్రమంలో సెంటర్ ప్రోగ్రాం మేనేజర్ వసంత కుమారి, అలఫోన్స్, టీచర్స్ పావని, ఆషా, తిరుపతమ్మ, సుభాషిణి, రెబక, సౌజన్య, మాధురి, శ్రావణ్ పాల్గొన్నారు.

హత్యాయత్నం చేశారంటూ ఫిర్యాదు

ప్రజాశక్తి-కంచికచర్ల: తీసుకున్న డబ్బులను తిరిగి ఇవ్వాలన్నందుకు కీసర గ్రామానికి చెందిన జడ్పిటిసి భర్త వేల్పుల రమేష్ తనపై డీజిల్ పోసి నిప్పంటిచ్చేందుకు ప్రయత్నించారని బాధితుడు అంగిరేకుల రాంబాబు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్‌ఐ బి.రాజు తెలిపిన వివరాల ప్రకారం... కీసరకు చెందిన రాంబాబు పొలం కొనుక్కునేందుకు ఆరేళ్ల కిందట రమేష్‌ను సంప్రదించగా అమ్మకానికి తన బంధువుల పొలాన్ని చూపించి భయానగా రూ.5.50 లక్షలు ఇప్పించారు. తర్వాత పలుమార్లు 11.75 లక్షల రూపాయలు చెల్లించాడు. పొలం రిజిస్ట్రేషన్ చేయించమని అడగ్గా కాలయాపన చేస్తున్నాడే తప్ప రిజిస్ట్రేషన్ చేయడంలేదు. పొలం అమ్మకదారులను సంప్రదించగా రమేష్ ఇప్పటివరకు ఎలాంటి సొమ్ములు తమకు ఇవ్వలేదని యజమానులు తెలిపారు. భయానా ఇచ్చిన సొమ్ములు తిరిగి ఇవ్వాలని రమేష్‌ను పలుమార్లు అడిగినా వాయిదా వేస్తున్నాడు. మంగళవారం సాయంత్రం రాంబాబును ఇంటికి పిలిపించి పంచాయితీ పెడతావా అంటూ రమేష్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. డీజిల్ పోసి తగలపెడతా ఎవరు కాపాడుతారో చూస్తానని బెదిరించాడు. రాంబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రమేష్‌పై చీటింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాజు తెలిపారు.

పత్తి కొనుగోలు చేయాలి

రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆంజనేయులు



ప్రజాశక్తి-మైలవరం: ఎంతో ఆర్భాటంగా ప్రారంభించిన పత్తి కొనుగోలు కేంద్రాలు అలంకారప్రాయంగా ఉంటున్నాయని రైతు సంఘం జిల్లా కార్యదర్శి పివి ఆంజనేయులు విమర్శించారు. రైతు సంఘం, ప్రజాసంఘాల నాయకులతో కలిసి బుధవారం ఎఎంసిలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. వివరాలు తెలుసుకునేందుకు అందుబాటులో సిసిఐ బయ్యరు లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఆంజనేయులు మాట్లాడుతూ ఈ నెల 4న ఆర్భాటంగా స్థానిక ఎమ్మెల్యే పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారని, ఇప్పటి వరకు ఒక క్వింటా కూడా కొనుగోలు చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. రకరకాల సాకులు చెప్పి రైతులను గుంటూరు యార్డుకు వెళ్లాలని చెబుతున్నారని మైలవరం నుండి గుంటూరుకు వెళ్లటం రైతుకు సాధ్యమేనా అని ప్రశ్నించారు. కొనుగోలు కేంద్రాల్లో పత్తిని కొనుగోలు చేయకపోవడంతో రైతులు అందిన కాడికి దళారులకు అమ్ముకుంటున్నారని దీంతో పెట్టిన పెట్టుబడి కూడా రాక రైతు తీవ్రంగా నష్టపోతున్నారని, ఎమ్మెల్యే ఇకనైనా కళ్లు తెరిచి బయ్యర్‌లను తీసుకువచ్చి పత్తిని కొనుగోలు చేయించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈ నెల 28న ఎఎంసి వద్ద ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

పశువుల ఆసుపత్రి నిర్మాణమంతా డొల్లే..

- ప్రారంభించి మధ్యలోనే వదిలేసిన వైనం
- నీడ లేక సిబ్బంది ఇక్కట్లు


నిలిచిపోయిన భవనం

ప్రజాశక్తి- గన్నవరం : మండలంలోని కేసరపల్లి పశువుల ఆసుపత్రికి గ్రహణం పట్టింది. భవన నిర్మాణ పనులు సగంలో ఆగిపోయాయి. కాంట్రాక్టర్ నిర్లక్ష్యమే కారణమని గ్రామస్తులు అంటున్నారు. మూగ జీవాలకు వైద్య చికిత్సలు సరిగా అందక పోషకులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శ ఉంది. కేసరపల్లి పంచాయతీ పరిధిలో 1500 పశువులు, 1200 జీవాలున్నాయి. రైతులువాటిపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. అటువంటి పశువులకు, జీవాలకు వైద్యం అందటం లేదని వాపోతున్నారు. పెంపుడు జంతువులకు రోగం వస్తే గన్నవరంలోని ఎన్టీఆర్ పశువుల ఆసుపత్రికి పరుగులు తీయాల్సి వస్తుందని చెబుతున్నారు. గేదెలు, ఆవులు, గొర్రెలు, మేకలకు రోగం వస్తే గ్రామంలోని ఆసుపత్రే దిక్కవుతోంది. 45 ఏళ్ల క్రితం కట్టిన ఆసుపత్రి భవనం శిధిలమైంది. వర్షం పడితే కారిపోతూ ఎప్పుడు కూలిపోతుందో తెలియని పరిస్థితు ల్లోకి చేరుకుంది. అందులో సిబ్బంది ఉండాలంటేనే భయపడ్డారు. ఈనేపథ్యంలో గ్రామ పెద్దలు, రైతుల కోరిక మేరకు ఆసుపత్రికి కొత్తభవనం కట్టాలని అధికారులు నిర్ణయించారు. రూ.30 లక్షలు మంజూరు చేశారు. కాంట్రాక్టర్ పాత భవనం కూలగొట్టిన ఏడాదికి కూడా కొత్త భవనం పనులు చేపట్టలేదు. రైతులు గొడవ చేయడంతో గత నవంబర్లో పనులు మొదలు పెట్టారు. ఆరు నెలలు కష్టపడి గోడలు లేపారు. ఆతర్వాత శ్లాబుకు సెంట్రింగ్ పెట్టకుండా వెళ్లిపోయారు. భవన నిర్మాణం అంతా నాశిరకంగా జరుగుతుందని స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేశారు.

ఇటుకలు పోయి సిమెంట్ రాళ్లొచ్చే...

ఆసుపత్రి భవనం కట్టడానికి ఇటుక రాళ్ళు వాడాల్సి ఉండగా కాంట్రాక్టర్ స్వలాభం కోసం సిమెంట్ రాళ్లతో కడుతున్నారు. ఈవిషయం తెలిసి స్థానిక రైతులు సంబంధిత అధి కారులను కలిసి భవనం పనులు నాశిరకంగా చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. అయితే అధికారులు, ఇంజనీర్లు స్పందించలేదని చెప్పారు. 45 ఏళ్ల క్రితం కట్టిన పాత భవనం కూల్చే నాటికిదాని గోడలు చాలా బలంగా ఉన్నాయని తెలిపారు. శ్లాబు మాత్రమే వేస్తే సరిపోయేదన్నారు. అలాంటి భవనాన్ని కూల్చినా నాసిరకమైన భవనం కడుతున్నారని రైతులు విమర్శిస్తున్నారు. సిమెంట్ రాళ్లతో కడితే భవనం పదేళ్లకే పడిపోతుందని అంటున్నారు.

పశువులను కట్టివేయడానికి స్థలం లేకుండా...

ఆసుపత్రి పాత భవనం ఉన్న చోట కొత్త భవనం కట్టకుండా అధికారులు మార్చేశారు. స్థలం మధ్యలో భవన నిర్మాణం చేపట్టారు. దీంతో ఆసుపత్రికి వచ్చే పశువులను కట్టడానికి స్థలం లేకుండా పోతుందని రైతులు తెలిపారు. ఒక అవగాహన లేకుండా ఇష్టానుసారంగా ఆసుపత్రి భవనం కడుతున్నారని మండిపడుతున్నారు. ఇప్పటికైనా భవనం పనులు నాణ్యతగా జరగడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

తొందరగా భవనం పూర్తి చేయాలి
లక్ష్మీ మౌనిక, సర్పంచ్



ఆసుపత్రి భవనం తొందరగా పూర్తి చేయాలి. రెండేళ్ల నుండి కొనసాగుతోంది. పశువుల ఆసుపత్రి వైద్యులు ఆరుబయట ఎండలో ఉండి పశువులకు చికిత్సలు చేయాల్సి వస్తుంది. వేల సంఖ్యలో పశువులుఉండగా వాటికి రోగం వస్తే డాక్టర్ ఉండటానికి షెల్టర్ లేకుండా ఉంది. అధికారులు ఈవిధంగా నిర్లక్ష్యం చేయడం భావ్యం కాదు.

భవన నిర్మాణంలో అంతా అవినీతే: ఎస్. సీతారాం,



ఆసుపత్రి భవన నిర్మాణంలో నాణ్యత లేదు. అధికారులు పట్టించుకోకుండా కట్టిస్తే ఐదేళ్లకే పగిలిపోతుంది. పదేళ్లకు కూలిపోతుంది. పాత భవనం 45 ఏళ్ల ఉన్నా గోడలు గట్టిగా ఉన్నాయి. శ్లాబు మాత్రమే దెబ్బతింది. దానిని పడేయటానికి చాలా కష్టపడాల్సి వచ్చింది. అలాంటి గట్టి భవనం పడగొట్టి నాశిరం కడితే ఉపయోగం ఏంటి. అధికారులు, కాంట్రాక్టర్ లాభాల కోసం పనికి రాకుండా భవనం కడట్టడం సరికాదు. ప్రజా ధనం దుర్వినియోగం అవుతుంటే చూస్తూ ఊరుకోం.

పశువ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-ఉంగుటూరు : పశువుల్లో గర్భకోశ వ్యాధుల నివారణకు రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా పశుగణాభివద్ధి సంస్థ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ కే. శ్రీనివాస్ సూచించారు. రాష్ట్రీయ గోకుల్ మిషన్, జాతీయ కత్రిమ గర్భధారణ కార్యక్రమంలో భాగంగా ఉంగుటూరు మండలం నారయ్య అప్పారావుపేట గ్రామంలో బుధవారం పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని ప్రారంభించిన శ్రీనివాస్ మాట్లాడుతూ పశువుల్లో గర్భకోశ వ్యాధులను అశ్రద్ధ చేస్తే గర్భధారణ ఆలస్యం అవుతుందని, తద్వారా రైతులకు నష్టం వాటిల్లుతుందన్నారు. ఎప్పటికప్పుడు వైద్యులతో పరీక్షలు చేయించుకొని తగు మందులు వాడటం ద్వారా పశువుల్లో గర్భకోశ వ్యాధులను నివారించవచ్చన్నారు. మేతతో పాటు మినరల్ మిక్సర్‌ను క్రమం తప్పకుండా ఇవ్వాలన్నారు. పాడి పశువుల్లో కాల్షియం లోపం రాకుండా ఎండు గడ్డిని మేపటంతో పాటు క్రమం తప్పకుండా మినరల్ మిక్సర్ ను వాడాలని సూచించారు. ఈ సందర్భంగా 80 పశువులకు వైద్యపరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అల్లాపురం ఏడి డాక్టర్ ఎం.బాలకష్ణ ఆత్కూరు పశు వైద్యులు ఎస్. నాగార్జున, రెడ్డమ్మ, సుధీర్,మల్లిబాబు, హరిత, స్వర్ణలత తదితరులు, రైతులు పాల్గొన్నారు.



సబ్‌స్టేషన్‌ను సందర్శించిన విద్యార్థులు

ప్రజాశక్తి-నాగాయలంక : నాగాయలంక హైస్కూల్‌కు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థులు ఒకేషనల్ ట్రైనింగ్‌లో భాగంగా ఫీల్డ్ విజిట్ బుధవారం నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయులు పద్యాల రఘురామయ్య, కొమ్మినేని ఉదయకుమార్ ఒకేషనల్ ట్రైనర్ ఏ. తులసి, బి. సాయికుమార్‌ల ఆధ్వర్యంలో విద్యార్థులు స్థానిక సబ్‌స్టేషన్‌ను సందర్శించారు. ఒల్టేజ్, ట్రాన్స్ఫర్మేషన్, వాల్టేజ్ స్విచ్చింగ్, పవర్ మేనేజ్మెంట్ వంటి పద్ధతు లను గురించి విద్యార్థులు తెలుసుకున్నారు. జ్ఞాన సమూ పార్ధనకు ఇలాంటి ఫీల్డ్ విజిట్స్ ఉపయోగపడతాయని ఉపాధ్యా యులు తెలిపారు. ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు అర్జా మురళీకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

23 నుంచి ఓటర్ల సవరణ ప్రత్యేక శిబిరాలు : కలెక్టర్


మాట్లాడుతున్న కలెక్టర్ డికె బాలాజీ


ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఈనెల 23, 24 తేదీలలో ఓటర్ల జాబితా సవరణ కోసం అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేస్తున్న ప్రత్యేక శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. బుధవారం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఫోటో ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమం - 2025లో భాగంగా గత అక్టోబర్ నెల 29వ తేదీన సమగ్ర ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురించడం జరిగిందని, అందులో ఏమైనా అభ్యంతరాలు గాని, క్లెయిములు గాని చేయదలచుకున్న ఈనెల 28వ తేదీ వరకు గడువు ఉందని జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ నెల 23, 24 తేదీల్లో జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ల జాబితాలో కొత్తగా ఓటర్లుగా పేరు నమోదు చేయడానికి, చిరునామా లేదా ఇతర చేర్పులు మార్పులు చేయడానికి బూత్ స్థాయి అధికారులు దరఖాస్తు పత్రాలు 6,7,8 స్వీకరిస్తారన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, మచిలీపట్నం, గుడివాడ, ఉయ్యూరు ఆర్డిఓలు కే స్వాతి, జి బాల సుబ్రమణ్యం, షారోన్, బిజెపి సిపిఎం, బీఎస్పీ వైఎస్ఆర్సిపి ప్రతినిధులు పంతం వెంకట గజేంద్రరావు, కొడాలి శర్మ, బాలాజీ, షేక్ సలార్ దాదా, కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారి లక్ష్మీ నారాయణ, సాంకేతికులు సుధా తదితరులు పాల్గొన్నారు.

సెమిస్టర్ ఫలితాలు విడుదల

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : కృష్ణా విశ్వవిద్యాలయ పరిధిలో అనుబంధ కళాశాలలకు సంబందించి బీపీఈడీ సెమిస్టర్, బి ఫార్మసీ 4/6 సెమిస్టర్, ఫార్మ్ డి 2/3/4/5 సంవత్సరాల డీపీఈడీ రెండవ ఫలితాలను బుధవారం విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఆర్ శ్రీనివాస రావు ఆదేశాల మేరకు విడుదల చేసినట్లు పరీక్షల నియంత్రణాధికారి డా.పి. వీర బ్రహ్మాచారి తెలియజేశారు. పునఃమూల్యాంకనం కొరకు దరఖాస్తు చేసుకొనేవారు నవంబర్ 29 వరకు వెబ్సైట్‌లో సూచించిన రుసుమును చెల్లించి దరఖాస్తు చేసుకొనవచ్చని, పున:మూల్యాంకన పూర్తి వివరాలను www.kru.ac.in వెబ్సైట్ లో పొందుపరచినట్లు పరీక్షల నియంత్రణాధికారిడా.పి.వీర బ్రహ్మాచారి తెలియజేశారు.

పాలధర పెంపుపై హర్షణీయం

ప్రజాశక్తి-గన్నవరం : కృష్ణా మిల్క్ యూనియన్ డిసెంబర్ ఒకటో తేదీ నుండి పది వెన్న శాతం గల పాలకు ఒక లీటర్ కు 80 రూపాయల నుండి 82 రూపాయలకు, లీటరుకు రెండు రూపాయలు పెంచినందుకు గన్నవరం క్లస్టర్ పరిధిలోని అన్ని సంఘాల అధ్యక్షులు హర్షం వ్యక్తం చేశారు.కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని. ఆంజనేయులుకి ధన్యవాదాలు తెలిపారు.


అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంఎల్ఎ

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి దేవస్థానంలో భక్తుల సౌకర్యాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు నియోజకవర్గ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. బుధవారం ఉదయం ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ మోపిదేవిలోని శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానానికి విచ్చేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దేవస్థానం పార్కింగ్ ఆవరణలో దేవస్థానం నిధులు రూ.రెండు కోట్ల 75 లక్షలతో నూతన షాపింగ్ కాంప్లెక్స్, భక్తుల కోసం ఇరవై రూముల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్, చల్లపల్లి దేవాలయాల ఈవో దాసరి శ్రీరామ వరప్రసాదరావు, జనసేన పార్టీ మోపిదేవి మండల అధ్యక్షులు పూషడపు రత్నగోపాల్, తెలుగు యువత జిల్లా నాయకులు రావి రత్నగిరి పాల్గొన్నారు.

26న ర్యాలీ, సభను జయప్రదం చేయాలి

- రైతు, కార్మిక సంఘాల రౌండ్‌టేబుల్‌లో వక్తలు

పెనమలూరు : ఈ నెల 26న జరిగే ర్యాలీ, సభని రైతులు, కార్మికులు జయప్రదం చేయాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. పోరంకిలో మానికొండ సుబ్బారావు అండ్ సూర్యవతి కార్మికుల కార్యాలయంలో కార్మిక సంఘాలు, రైతు సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం పెనమలూరు మండలం కౌలు రైతు సంఘం కార్యదర్శి మాదు నాగేశ్వరావు అధ్యక్షతన బుధవారం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కౌలు రైతుసంఘం కృష్ణా జిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు, సిపిఐ కష్ణాజిల్లా నాయకులు మున్నంగి నరసింహారావు, పెనమలూరు మండల సిఐటియు కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా పంచకర్ల రంగారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులు చిన్నచూపు చూస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు బిగించడానికి సిద్ధపడుతుందని, .కార్మికులు సంపాదించుకున్న చట్టాల్ని నీరు కారుస్తున్నారని అన్నారు. వీటన్నింటిని నిరసిస్తూ ఈనెల 26 తారీకు బందరులో ర్యాలీ సభకి కార్మికుల పెద్ద ఎత్తున రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెనమలూరు మండలం సిఐటియు నాయకులు మస్తాన్ వలి, తాడిగడప మున్సిపాలిటీ సిఐటియు అధ్యక్షురాలు వై సరళ, తాడిగడప మున్సిపాలిటీ సిఐటియు నాయకులు వెంకటరెడ్డి, పెనమలూరు మండలం మత్స్య కార్మికుల సంఘం అధ్యక్షులు వాటపల్లి శ్రీరాములు, పెనమలూరు మండలం ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు కిలారి ప్రసాద్ బుడ్డియ్య, సిపిఐ పెనమలూరు మండల నాయకులు వాటిపల్లి ఇజ్రాయిల్, ప్రజానాట్యమండలి పెనమలూరు మండలం నాయకులు పుసులూరి సత్యనారాయణ, తాడిగడప మున్సిపాలిటీ సిఐటియు నాయకురాలు చొప్పవరపు రత్నకర్ణ, వ్యాన్ డ్రైవర్ల సిఐటియు పెనమలూరు మండల నాయకులు ఎస్కే మస్తాన్వలి, రైతు సంఘం పెనమలూరు మండలం నాయకులు నారిన వెంకట్రావు తితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కౌలు రైతుసంఘం కృష్ణా జిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ప్రజాశక్తి-తిరువూరు: తిరువూరు రెవెన్యూ డివిజన్‌లోని ఐదు మండలాల్లోని రైతు సేవా కేంద్రాల్లో ధాన్యము కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు ఆర్‌డిఓ కె.మాధురి బుధవారం తెలి పారు. విస్సన్నపేట మండలంలో 9 రైతు సేవా కేంద్రాల్లో, తిరువూరు మండలంలో 9, ఏ కొండూరు మండలంలో 4, గంపలగూడెం మండలంలో రెండు, రెడ్డిగూడెం మండ లంలో మూడు రైతు సేవ కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామన్నారు. తిరువూరు డివిజన్ లోని మొత్తం 27 రైతు సేవ కేం ద్రాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు సెంటర్లలో ఇప్పటి వరకు రూ.5.01 కోట్లు విలువ గల 2,184.520 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు చేయాగా రూ 4.28 కోట్లు సంబంధిత రైతులకు చెల్లించామని, మిగిలిన 73 కోట్లు కూడా చెల్లించటానికి సిద్ధంగా ఉన్నాయని ఆర్డీవో తెలి పారు. రైతులకు ఇప్పటివరకు 2,58,853 గన్ని బ్యాగ్స్ అందించామని, కాంట్రాక్టర్ ద్వారా జిల్లాలో 54 వాహనా లు రిజిస్టర్ అయ్యాయన్నారు.

విజయ పాల సేకరణ ధర పెంపు

ప్రజాశక్తి- నందిగామ: పాడి రైతు పక్షపాతిగా పేరొందిన కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు మరోసారి పాల ధర లీటరుకు రూ.2 పెంచి మరింత తోడ్పాటును అందిస్తున్నారని యూనియన్ పాలకవర్గ సభ్యులు నెలకుదిటి నాగేశ్వరరావు , ట్రస్టు సభ్యులు కోకా వెంకటేశ్వరరావు తెలిపారు. నందిగామ బి.యం.సిలో బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ పాలసేకరణ ధర ప్రస్తుతం ఇస్తున్న కేజీ ఫ్యాట్‌కి 800లకు అదనంగా రూ.20ు పెంచి మొత్తంగా కిలో ఫ్యాట్‌కు రూ.820, అలాగే, ప్రతి నాలుగు నెలలకు బోనస్ రూపంలో 100కు రూ.10 ఇస్తూ వెరసి రూ.902 దేశంలోనే అత్యధిక ధర ఇస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పాల శీతల కేంద్రం మేనేజర్ బి. నరేష్, వివధ పాల సంఘాల అధ్యక్షులు, ఫీల్డు సూపర్ వైజర్ లు పాల్గొన్నారు.

ఉచిత ఇసుక విధానంపై సమీక్ష

ప్రజాశక్తి-నందిగామ: ఉచిత ఇసుక పథకం సమర్థవంతంగా అమలు చేస్తామని నందిగామ ఆర్‌డిఒ కె.బాలకృష్ణ తెలిపారు. బుధవారం నందిగామ రెవిన్యూ డివిజనల్ అధికారి కె బాలకష్ణ అధ్యక్షతన నందిగామ డివిజన్ పరిధిలో తహసీల్దారర్లు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు ఎంపీడీవోలతో సమీక్ష నిర్వహించారు. ఉచిత ఇసుక విధానం గురించి అధికారులకు తెలియజేశారు. స్థానిక అవసరాలకు ఉచితంగా ఇసుక తీసుకోని వెళ్లాలని కోరారు. సంబంధిత సచివాలయంలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని పేర్కొన్నారు. ఉచిత ఇసుక రవాణా చేసే వాహనము ఆ పంచాయతీ పరిధిలో మాత్రమే తీసుకొనివెళ్లాలని పేర్కొన్నారు. ఇసుకను మాన్యువల్‌గా మాత్రమే తీసుకోవాలన్నారు. ఉచిత ఇసుక రవాణా వాహనము అని బ్యానర్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

మద్దతు ధరకే ధాన్యం కొనుగోలు : ఆర్‌డిఒ

ప్రజాశక్తి-నందిగామ: దాన్యంకు కనీస మద్దతు ధర కల్పించాలని నందిగామ ఆర్ డి ఓ బాలకష్ణ పేర్కొన్నారు. నందిగామ డివిజన్ లో రైతుల వద్ద నుండి కనీస మద్దతు ధరకు ధాన్యం సేకరించుటకు తీసుకొనవలసిన చర్యలపై బుధవారం నందిగామ రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయము నందు సమావేశము రెవిన్యూ డివిజనల్ ఆధికారి వారి అధ్యక్షతన నిర్వహించారు. రైతులకు కనీస మద్దతు ధరను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం రైతుల వద్ద నుండి ధాన్యం సేకరణ కార్యక్రమము ప్రారంభించబడిదని తెలిపారు. నందిగామ డివిజన్ పరిధి లో 54 ధాన్యం సేకరణ కేంద్రములు ఏర్పాటు చేశామని తెలిపారు. ఎ-గ్రేడ్ రకం ధాన్యమును క్వింటాలుకు 2320 రూపాయలు, కామన్ రకం ధాన్యమును క్వింటాలుకు 2300 రూపాయలు కనీస మద్దతు ధరగా ప్రకటించామని తెలిపారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

ప్రజాశక్తి-వన్‌టౌన్: రక్తదానం గొప్పదానం అని పొట్టిశ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కార్యదర్శి చిట్టా అమర్‌సుధీర్ అన్నారు. ఆ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విభాగాల ఆధ్వర్యంలో తలసేమియాతో బాధపడుతున్న చిన్నారుల



కోసం రక్తదాన శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శిబిరాన్ని చిట్టా అమర్‌సుధీర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ బీ శ్రీకాంత్‌రెడ్డి నిర్వహించగా కళాశాల కోశాధికారి కాజా రాఘవయ్య, ప్రిన్సిపాల్ డాక్టర్ పీ. శరవణకుమార్, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఏ పతంజలిశాస్త్రి, డాక్టర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇండోర్ నెట్‌వర్క్‌కు మెరుగుపరచిన 'వి'

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ: రాష్ట్రంలో 20కి పైగా జిల్లాల్లో తమ నెట్‌వర్క్‌ను గణనీయంగా మెరుగు పరచినట్లు దిగ్గజ టెలికాం ఆపరేటర్ వి సంస్థ ప్రతినిధి ఎల్ .కుమార్ తెలిపారు. ఎంజి రోడ్డులోని ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు, కాకినాడ, రాజమహేంద్రవరం, కర్నూలు, అనంతపురం, కడప, ఏలూరు, ఒంగోలు, నంద్యాల, ప్రొద్దుటూరు, భీమవరం, తెనాలి, మచిలీపట్నం, నరసరావుపేట, ఆదోని, తాడిపత్రి, హిందూపురం, గుంతకల్లు, గుడివాడ, ధర్మవరం, మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి మొదలైన కీలక సేవలను అందిస్తున్నామని అన్నారు.పై ప్రాంతాల్లో 3,450 పైగా సైట్లలో సమర్థమంతమైన 900 ఎంహెచ్జెడ్ స్పెక్ట్రంను విజయవంతంగా వినియోగంలోకి తెచ్చింది అని తెలిపారు. ఈ సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రావడం వల్ల వి వినియోగదారులు, ముఖ్యంగా పట్టణ ప్రాంతాలు అలాగే జనసాంద్రత ఎక్కువగా ఉండే ప్రాంతాల్లోని వారు మెరుగైన సేవలు పొందుతారని అన్నారు.

నాల్గో డివిజన్‌లో ఎంపి పర్యటన

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: తూర్పు నియోజకవర్గ పరిధిలోని నాల్గో డివిజన్ ఏపీఐఐసీ కాలనీ వాసుల కామన్ సైట్ రెగ్యులైజేషన్ సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. ఏపీఐఐసీ కాలనీలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ , ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, ఏపీఐఐసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పానబాక రచనతో కలిసి ఎంపి బుధవారం పర్యటించారు. ఏపీఐఐసీ కాలనీలోని ఎమ్.ఐ.జీ, ఎల్.ఐ.జి, ఈ.డబ్ల్యు.ఎస్ సెక్టార్స్‌లోని సెట్ బ్యాక్ సమస్యను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ ఆటోనగర్‌లోని చిన్న వ్యాపారాలు చేసే వారు, పనిచేసే వారు స్థలాన్ని కొనుగోలు చేసి చిన్నపాటి ఇళ్లను నిర్మాణం చేసుకున్నారు. స్థలంలో ఉన్న ఇంటిని రిజిస్ట్రేషన్ చేశారే కాని కామన్ సైటును రిజిస్ట్రేషన్ చేయలేదన్నారు. ఈ సమస్యను తమ ప్రభుత్వం తప్పకుండా పరిష్కరించి ఎపిఐఐసి కాలనీ వాసులకు న్యాయం చేస్తుందన్నారు. ఎమ్మెల్యే గద్దె రామమోహన్, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు మాట్లాడుతూ సుమారు 50 సంవత్సరాల క్రితం మూడు



విభాగాలుగా చేసి 405 ఇళ్ల నిర్మాణాన్ని చేసుకున్నారని చెప్పారు. అధిక ప్రాధాన్యత ఇచ్చి సాధ్యమైనంత త్వరలోనే ఈ సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జాస్తి సాంబశివరావు, ముమ్మనేని ప్రసాద్, ఐలా మాజీ చైర్మన్ సుంకర దుర్గాప్రసాద్, యువనాయకుడు గద్దె క్రాంతి కుమార్, టిడిపి నాయకులు గొల్లపూడి నాగేశ్వరరావు, కోడూరు ఆంజనేయ వాసు, కాలనీ ప్రెసిడెంట్ పాతూరి సాంబశివరావు, కాలనీ వాసులు రెడ్డి రాంబాబు, అబ్దుల్ కలాం, జీ.అయ్యప్పరెడ్డి, మన్యం పోతురాజు, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ బాజ్జి, ఏపిఐఐసీ చీఫ్ ఇంజనీర్ కే.సీతారామ్ తదితరులు పాల్గొన్నారు.

డిసెంబర్లో అంతర్జాతీయ యూనిఫాం తయారీదారుల సదస్సు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: షోలాపూర్ గార్మెంట్. మాన్యుఫాక్చరింగ్ అసోసియేషన్ (ఎసీఎంఎ) అధ్వర్యంలో డిసెంబర్ 18 నుండి 20, వరకు యూనిఫాం మాయానుఫ్యాక్చరింగ్ ఫెయిర్ 2024 జరగనుందని అసోసియేషన్ ప్రతినిధి ఎస్ .కుమార్ రాజ ఒక ప్రకటనలో తెలిపారు .వరుసగా 8వ సారి ఈ ప్రదర్శన బెంగుళూరులో నిర్వహిస్తుందని అన్నారు. ఈ వార్షిక ఫెయిర్ యూనిఫాం పరిశ్రమలోని తయారీదారులు, సరఫరాదారులు, పంపిణీదారులకు వారి తాజా ఉత్పత్తులను ప్రదర్శించడానికి, ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. విజయవాడ, ఏపీ నుండి కూడా పెద్ద సంఖ్యలో పరిశ్రమ నిర్వాహకులు పాల్గొంటారని అన్నారు . ముఖ్యంగా ఈ రంగంలో అభివద్ధి చెందుతున్న ట్రెండ్లను చర్చించడానికి ఒక వేదికను అందిస్తుంది అన్నారు. ఈ పదర్శనలో 120 ప్రముఖ బ్రాండ్లు 10 వేల కంటే ఎక్కువ డిజైన్ల యూనిఫాంలు, 25 వేల డిజైనర్లు యూనిఫాం ఫ్యాబ్రిక్స్ ఉపకరణాలతో పాల్గొంటాయని తెలిపారు.

కమిషనర్ పర్యటన

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ పురపాలక సంఘం కమిషనర్ ఈవీ రమణబాబు పట్టణ పరిధిలోని 16వ వార్డులో బుధవారం పర్యటించారు. వార్డులో రోడ్లు , డ్రైన్‌లు అవసరమై నిర్మాణం చేస్తామని తెలిపారు. దంపతులు తడి చెత్త నుండి సేంద్రీయ ఎరువును తయారు చేస్తున్న బచ్చలకూర శ్యామ్ ప్రసాద్ సునీత దేవి దంపతులను కమీషనర్ అభినందించారు.

దుర్గమ్మను దర్శించుకున్న మంత్రి సంధ్యారాణి

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఇంద్రకీలాద్రి దుర్గమ్మను రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి కుటుంబసభ్యులు, శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు బుధవారం దర్శించకున్నారు. ఆలయ ఈవో కెఎస్ రామారావు ఆలయ మర్యాదలతో వారికి స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం ఆలయ వేదపండితులు వీరికి వేదార్వచనం చేయగా ఈవో, డిప్యూటీ ఈవో ఎమ్.రత్నరాజు అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదం, చిత్రపటం అందజేశారు. అలాగే ఇంద్రకీలాద్రి దుర్గమ్మను శ్రీశైల దేవస్థానం నుండి శ్రీ శైల జగద్గురు డా. చెన్న సిద్దరాం పండితారాధ్య శివాచార్య మహా స్వామిజీ బుధవారం దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ ఈవో కెఎస్ రామారావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. దర్శనం అనంతరం ఆలయ వేదపండితులు స్వామీజీకి వేదస్వస్తి పలికారు.





విజయవాడలో...

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి-రెడ్డిగూడెం: గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. బుధవారం శాఖ గ్రంథాలయంలో ముఖ్యఅతిథిగా రెడ్డిగూడెం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మోహన్‌రావు పాల్గొని మాట్లాడుతూ విజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి, ఆలోచనా పరిధిని విస్తృతం చేసుకోవడానికి, ఉన్నత వ్యక్తిత్వాన్ని సంపాదించుకోవడానికి, మనిషికి ఎన్నో మార్గాలు ఉన్నాయన్నారు. వాటన్నింటిలోకెల్లా అత్యుత్తమమైనది పుస్తక పఠనం అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి కె భాస్కరరావు, అభివృద్ధి కమిటీ చైర్మన్ మల్లాది ఆమని, పశు వైద్యశాల అధికారి డాక్టర్ డి. తులసి, గీతాంజలి ప్రిన్సిపాల్ మల్లికార్జున్ రెడ్డి, వికాస్ కాలేజ్ ప్రిన్సిపాల్ డి.శ్రీనివాసరావు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** పట్టణంలోని గ్రేడ్ 1 శాఖ గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం.రామ్మోహన్, ఎండిఓ జి నితిన్, 10వ వార్డు కౌన్సిలర్ కన్నెబోయిన రామలక్ష్మి, జేఆర్‌సి కళాశాల లెక్చరర్ దుర్గాప్రసాద్, ఉపాధ్యాయులు వినోద్ పాల్గొన్నారు. అనంతరం వివిధ పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిని ఆలేటి ప్రభ, జే శ్యామల, మల్లిక, రమేష్, సత్యవతి, రాము, విద్యార్థులు పాల్గొన్నారు. **గంపలగూడెం:** విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని గంపలగూడెం సర్పంచ్ కోట పుల్లమ్మ పేర్కొన్నారు. గత వారం రోజులుగా కొనసాగిన గ్రంథాలయ వారోత్సవాలు బుధవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా వివిధ సాంస్కృతిక వక్తృత్వ పోటీల్లో నెగ్గిన విజేతలకు పురస్కారాలు అందజేశారు. స్థానిక ఇంచార్జ్ సుంకర నాగేశ్వరరావు దాతల సహకారంతో ప్రోత్సాహకాలను సమకూర్చారు. అదేవిధంగా పెనుగోలను గ్రంథాలయం నందు జరిగిన ముగింపు కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్ సంగతులు లలిత కుమారి పాల్గొని ప్రోత్సహకాలు అందజేసినట్లు గ్రంథాల ఇన్చార్జి శ్రీలత తెలిపారు. **మైలవరం:** స్థానిక శాఖ గ్రంథాలయంలో జరుగుతున్న గ్రంథాలయ వారోత్సవాలు బుధవారంతో ముగిశాయి. ప్రవాస భారతీయులు, లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల గౌరవాధ్యక్షులు లక్కిరెడ్డి జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాలు, గ్రంథాలయ అభివద్ధి కమిటీ అధ్యక్షురాలు కోయసుధ, కేవీ సాంబశివరావు పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం:** 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సందర్భంగా కొండపల్లి పట్టణ శాఖ గ్రంథాలయంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు ఎట్ల కామేశ్వర అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ మోహన్ రావు మెమోరియల్ ట్రస్ట్ హాస్పిటల్ డాక్టర్ మామిడి శీతారామారావు, సప్తగిరి గ్రామీణ బ్యాంకు మేనేజర్ ఎం శివలీల పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శీతారామారావు మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా గ్రంథాలయంలోని అమూల్యమైన గ్రంథాలని చదవాలన్నారు. అనంతరం పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమాన్ని గ్రంథాలయాధికారి డి.చంద్రశేఖర్ పర్యవేక్షించారు.

నందిగామ: నందిగామ గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు బుధవారం ముగిశాయి. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాటకొండ రామకోటేశ్వరావు, వడ్డెల్లి సాంబశివరావు, తొర్లికొండ సీతారామయ్య, పూజారి రాజేష్, గ్రంథాలయం అధికారి మస్తాన్ వలి, జడ్పీహెచ్ఎం విజయలక్ష్మి పాల్గొన్నారు. **విజయవాడ అర్బన్:** మేధో వికాసానికి, విషయ పరిజ్ఞానం పెంపుదలకు పుస్తక పఠనంకు మించిన సాధనం లేదని, ఈ అవకాశాలను అందిస్తున్న గ్రంథాలయాల అభ్యున్నతికి పాటుపడవలసిన అవసరం అందరి పైన ఉన్నదని జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ గద్దె అనురాధ అన్నారు. గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సందర్భంగా సర్వోత్తమ గ్రంథాలయం ఆధ్వర్యంలో జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ. సాంకేతిక పరిజ్ఞానం ఎంత పెరిగినా, గ్రంథాలయాల ప్రాముఖ్యత చెక్కు చెదరదన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయం అధ్యక్షులు డాక్టర్ కామినేని పట్టాభిరామయ్య, ఉపాధ్యక్షులు శంకరరావు, కార్యవర్గ సభ్యులు జి రశ్మి, ఆకాశవాణి విశ్రాంత సంచాలకులు ఎం.కృష్ణకుమారి, గ్రంథాలయం కార్యదర్శి డాక్టర్ రావి శారద తదితరులు పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నంలో...

పేదలకు అన్నదానం

ప్రజాశక్తి - గుడివాడ : అతిచిన్న వయస్సులో చందన డీనీల్ వెంకటకుమార్ యాక్సిడెంట్‌లో చనిపోవడం బాధాకరమని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం స్థానిక ఏజెకె సమీపంలోని అన్న క్యాంటీన్‌లో చందన శ్రీనివాస్ కుమారుడు డీనీల్ వెంకటకుమార్ అకాల మరణం చెందడంతో ఆయన జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు పేదలకు అన్న క్యాంటీన్‌లో భోజనాలను టిడిపి రాష్ట్ర కార్యదర్శి కొనకళ్ళ బుల్లయ్యతో కలిసి రావి భోజనాలను వడ్డించారు. మాజీ మున్సిపల్ ఛైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు కామేపల్లి తులసీబాబు, జగన్‌మోహనరావు, వివిధ స్వచ్ఛంద సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : గుడ్లవల్లేరు మండల సిపిఎం శాఖ మహాసభ పిడుగు దేవసహాయం అధ్యక్షతన దూలిపూడి నాగమల్లేశ్వరావు ఇంటివద్ద బుధవారం జరిగింది. ఈ సందర్భంగా శాఖ కార్యదర్శి బి.వి.శ్రీనివాసరావు నివేదిక ప్రవేశపెట్టారు. అనంతరం కొత్త శాఖ కార్యదర్శిగా పిడుగు దేవసహాయం ఎన్ను కున్నారు. అనంతరం తీర్మానాలను ఆమోదించారు. స్కీం వర్కర్స్ ని ప్రభుత్వోగులుగా గుర్తించి 26 వేలు కనీస వేతనం ఇవ్వాలని, రిటైర్ మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, ఉపాధి పనిదినాలు 200 కు పెంచి కూలీ 600 రూపాయలు ఇవ్వాలని, చేపల చెరువులు మండలంలో తవ్వటానికి అనుమతులు ఇవ్వరాదని ఏకగ్రీవంగా తీర్మానించారు.

ఇళ్ల నిర్మాణాల పరిశీలన

ప్రజాశక్తి - గుడివాడ : ఆవాస్ దివాస్ వారోత్సవాలను బుధవారం గుడివాడ రూరల్ మండలంలోని బొమ్ములూరు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ పరిధిలోని 74 గృహ నిర్మాణ లబ్దిదారుల ఇళ్లను హౌసింగ్ గుడివాడ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గుమ్మడి రత్నశ్రీ ఆధ్వర్యంలో ఎం.రామోజీ నాయక్ సమక్షంలో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఇళ్ళ నిర్మాణాలను పూర్తి చేయని లబ్దిదారులు త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలను పూర్తిచేయాలని కోరారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

ప్రజాశక్తి-చల్లపల్లి : ప్రతి ఒక్కరూ తమ వీధిని సుందరీకరించుకోవాలని స్వచ్ఛ చల్లపల్లి కన్వీనర్ డాక్టర్ డీ.ఆర్.కే ప్రసాద్ కోరారు. బుధవారం ఉదయం చల్లపల్లిలోని జాతీయ రహదారి-216పై స్వచ్ఛ చల్లపల్లి కార్యక్రమం నిర్వహించారు. హైవే రోడ్డుపై పేరుకుపోయిన మట్టిని తొలగించారు. పూల మొక్కలు నాటి నీరు పోశారు.ఈ కార్యక్రమంలో సుందర చల్లపల్లి కన్వీనర్ డాక్టర్ టి.పద్మావతి, స్వచ్ఛ కార్యకర్తలు, పద్మావతి హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడా స్ఫూర్తిని విధి నిర్వహణలో సైతం కొనసాగించాలి

- ఏలూరు రేంజ్ ఐజి జివిజి అశోక్‌కుమార్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : క్రీడా స్ఫూర్తిని విధి నిర్వహణలో సైతం కొనసాగించాలని ఏలూరు రేంజ్ ఐ.జి.పి జివిజి అశోక్ కుమార్ సూచించారు. కృష్ణాజిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రెండు రోజులు పాటు నిర్వహించిన వార్షిక స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ -2024 విజయవంతంగా ముగిశాయి. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏలూరు రేంజ్ ఐజిపి జి.వి.జి అశోక్ కుమార్ మాట్లాడుతూ విధులతో పాటు నిరంతరాయంగా వ్యాయామం చేస్తూ ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వ్యాయామం మంచి ఆహారపు అలవాట్లు పాటిస్తూ, సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలన్నారు. జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరావు మాట్లాడుతూ క్రీడాస్ఫూర్తి వెల్లివిరిసేలా క్రీడాకారులు పోటీల్లో పాల్గొనడం అభినందనీయమన్నారు. దైనందిన జీవితంలో ప్రతి ఒక్కరికి క్రీడలు, వ్యాయామం ఒక



బహుమతి అందిస్తున్న ఐజి అశోక్‌కుమార్, ఎస్‌పి

భాగంగా ఉండాలన్నారు. ఈ స్పోర్ట్స్ మీట్ లో ఓవర్ ఆల్ విజేతగా డిస్ట్రిక్ట్ ఆర్మ్డ్ రిజర్వ్ జట్టు నిలిచింది. వాలీ బాల్ విజేతగా డిస్ట్రిక్ట్ ఆర్మ్డ్ రిజర్వ్, రన్నర్ అప్‌గా గుడివాడ సబ్ డివిజన్, కబడ్డీ విజేతగా డిస్ట్రిక్ట్ ఆర్మ్డ్ రిజర్వ్, రన్నర్ అప్‌గా అవనిగడ్డ సబ్ డివిజన్, టగ్ ఆఫ్ వార్ విజేతగా డిస్ట్రిక్ట్ ఆర్మ్డ్ రిజర్వ్, రన్నర్ అప్‌గా అవనిగడ్డ సబ్ డివిజన్ లు నిలిచాయి. విజేతలకు డిఐజి జి అశోక్ కుమార్ ,జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు , జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ లు బహుమతులు అందజేశారు.

కార్మికుడిని ఆదుకోవాలని 'సంధ్యా' వద్ద నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

పామర్రు: గాయపడిన కార్మికుడిని ఆదుకోవాలని కోరుతూ సంధ్య ఆక్వా కంపెనీ ఎదుట పామర్రులోని ఎలక్ట్రికల్, బిల్డింగ్ వర్కర్స్, ఆటోమొబైల్ కార్మికులు కంపెనీ మెయిన్ గేట్ ముందు ధర్నాను బుధవారం నిర్వహించారు. ఈనెల 14వ తేదీన కొడాలి శ్రీనివాసరావు అనే కార్మికుడు కంపెనీ ప్లాంట్‌లో పనిచేస్తుండగా ప్రమాదావశాత్తూ గాయలవ్వగా ఆసుపత్రిలో చేర్పి పట్టించుకోలేదని కార్మిక సంఘ నాయకులు అన్నారు. ప్రమాదం జరిగిన రోజు కంపెనీ అధికారులు ప్రమాదానికి గురైన కార్మికుడికి వైద్య ఖర్చులు, ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం చేస్తానని మాట ఇచ్చి పట్టించుకోలేదన్నారు. యజమాన్యం స్పందించి కార్మికుడి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. దీంతో కంపెనీ యాజమాన్యం కార్మికుడి కుటుంబానికి న్యాయం చేస్తామని భరోసా ఇవ్వడంతో ఆందోళన విరించారు. ఈ నిరసనలో పామర్రు మండల సిఐటియు కార్యదర్శి ఒడుగు గంగాధర్, ఎలక్ట్రికల్ యూనియన్ నాయకులు అప్పారావు, రామ్మోహన్, ఆటోమొబైల్ వర్కర్స్ యూనియన్ నాయకులు సునీల్ కుమార్, మహేంద్ర, సత్యనారాయణ, కార్మికులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-గూడూరు : గూడూరు మండలం మల్లవోలు గ్రామంలో ప్రభుత్వం రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు ప్రారంభించి నట్లు మండల వ్యవ సాయ అధికారి కె.ఆంజనేయ కుమార్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ధాన్యంలో తేమ శాతం 17 కన్నా తక్కువ ఉండాలని, రంగు మారిన, మొలకెత్తిన, పురుగు పట్టిన, ఐదు శాతం కన్నా ఎక్కువ ఉండరాదని, క్వింటా ధర రూ.2300, ఏ గ్రేడ్ రకం రూ.2320 నిర్ణయించినట్లు తెలిపారు. ధాన్యం సేకరించిన వారం రోజుల్లోగా రైతు ఖాతాలో డబ్బులు జమ చేస్తామన్నారు. మండల తాసిల్దార్ డి రాజ్యలక్ష్మి, గూడూరు మండల పార్టీ అధ్యక్షులు పోతన స్వామి నాయుడు, మాజీ సర్పంచ్ ప్రత్తిపాటి శ్రీనివాసరావు, బాసం సెట్టి శ్రీనివాసరావు, ఎంపీటీసీ రామిరెడ్డి పాల్గొన్నారు. ప్రజాశక్తి- తోట్లవల్లూరు : మండలం లోని బొడ్డపాడు గ్రామంలో



తోట్లవల్లూరు మండలంలో...

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. రాష్ట్ర పంచాయతీ రాజ్ ఛాంబర్ కార్యదర్శి, గ్రామ సర్పంచ్ మూడే శివ శంకర్ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తహసీల్దారు కుసుమ కుమారి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరపనేని శివరాం ప్రసాద్, మండల వ్యవసాయ అధికారి నాగేశ్వరావు , చింతపల్లి వెంకటేశ్వరరావు, పరశురాం, మాజీ సర్పంచ్ నిమ్మగడ్డ సీతారాం బాబు, వెంకటరత్నం చౌదరి, ఉప సర్పంచ్ శివశంకర్ పాల్గొన్నారు.

ఉచిత ఇసుక బూటకం : సింహాద్రి

ప్రజాశక్తి-చల్లపల్లి : ఉచిత ఇసుక పథకం బూటకం అని, కూటమి నాయకులు జేబులు నింపుకునేందుకే ఉచిత ఇసుక పథకం తెరమీదకు తెచ్చారని అవనిగడ్డ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు ఆరోపించారు. మండల పరిధిలోని నదీ తీర ప్రాంత గ్రామాల్లోని ఎడ్లబండ్ల యజమా నులకు ఇసుక తరలించేందుకు వెసులుబాటు కల్పించాలని కోరుతూ బుధవారం స్థానిక తహాసీల్దార్ కార్యాలయంలో బండ్ల యజమానులతో డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత ఇసుక పథకం నిజమైతే రాత్రి పగలు తేడా లేకుండా ఇసుక అక్రమ రవాణా ఎందుకు జరుగుతుందని ప్రశ్నించారు. నియోజకవర్గంలోని ఇతర నదీ తీర ప్రాంతాల్లో అమలు కానీ సి ఆర్ జెడ్ నియమ నిబంధనలు కేవలం ఒక్క చల్లపల్లి మండలంలోనే ఎందుకు అమలు చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శీలం వెంకట సత్యనారాయణ, నడకుదురు సర్పంచి గొరిపర్తి సురేష్, జుజ్జువరపు భాగ్య రావు, వెనిగండ్ల తారక జగదీష్ పాల్గొన్నారు.

రావి వెంకటేశ్వరరావుకు సత్కారం

ప్రజాశక్తి - గుడివాడ : మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావును తెలుగురైతు రాష్ట్ర కార్యదర్శి చల్లగుళ్ళ సుబ్రహ్మణేశ్వరరావు ఘనంగా సత్కరించారు. బుధవారం స్థానిక ముదినేపల్లి రోడ్డులోని ది కృష్ణవేణి ఆయిల్ మిల్లులో తెలుగురైతు రాష్ట్ర కార్యదర్శి చల్లగుళ్ళ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్‌గా నియమితులైన సందర్భంగా రావి వెంకటేశ్వరరావును దుశ్శాలువా, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు.

అంగన్‌వాడీల్లో పోషణ వాటికలు పరిశీలన

ప్రజాశక్తి-చల్లపల్లి : రసాయనాలు లేని సేంద్రియ పద్ధతిలో పండించిన కూరగాయలు,ఆకుకూరలు పౌష్టికాహారాన్ని చిన్నారులకు అందించేందుకే అంగన్వాడీ కేంద్రాలలో పోషణ వాటికలు ఏర్పాటు చేసినట్లు ఐసిడిఎస్ మొవ్వ సిడిపిఓ డి సుధారాణి తెలిపారు. మొవ్వ ప్రాజెక్ట్ పరిధిలోని చల్లపల్లి మండలం నారాయణ రావు నగర్ మోడల్ అంగన్వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన పోషణ వాటికను బుధవారం సూపర్వైజర్ ఆదిలక్ష్మితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చల్లపల్లి మండలంలో సొంతభవనాలు ఉన్న నలభై అంగన్వాడీ కేంద్రాలలో పోషణ వాటికలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని పురిటిపాడు గ్రామంలో పొలంపిలుస్తుంది కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సైంటిస్ట్ బి.నవీన్ పాల్గొనిమినుమ్ము పంట యాజమాన్యం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఏఓ లోయ సునీల్ , గ్రామ సర్పంచ్ కాగిత అమర నరేంద్ర బాబు, విఎఎలు మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు .

సిఎం సహాయ నిధి అందజేత

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం సూరంపల్లి గ్రామానికి చెందిన కొప్పోలు సుశీలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ. 2 లక్షల ఎల్ఓసి చెక్కును వారి కుటుంబ సభ్యులకు గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు బుధవారం అందజేశారు.

అవార్డు అందజేత

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : సెప్టెంబర్ నెలకు ప్రెసిడెంట్ ఆఫ్ మదర్ అవార్డును గుడ్లవల్లేరు లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు నిమ్మగడ్డ శశికళ పొందారు. లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్‌లకు సేవాకార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నందుకు గాను ప్రతి నెల ఒక క్లబ్‌కు ప్రెసిడెంట్ ఆఫ్ ది మదర్ అవార్డు ప్రకటిస్తారు. సెప్టెంబర్, 2024 కు గాను గుడ్లవల్లేరు లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ నిమ్మగడ్డ శశికళకు ప్రకటించారు. ఈ అవార్డును లయన్స్ గవర్నర్ గద్దే శేషగిరి అందించినట్లు లయన్స్ జిల్లా మాజీ గవర్నర్ ర్ వై పి సి ప్రసాద్ తెలిపారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి



మాట్లాడుతున్న మార్పిడి బాబ్జి

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : సమన్వయకర్తలు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పట్టుదలతో, నిబద్ధతతో పనిచేయాలని పీసీసీ ప్రధాన కార్యదర్శి కృష్ణాజిల్లా కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యవహారాల ఇంచార్జి మార్పిడి బాబ్జి సూచించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పట్టాభి భవనంలో మచిలీపట్నంలో ఇటీవలే నూతనంగా నియమితులైన కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ కోఆర్డినేటర్ల సమన్వయకర్తల సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశానికి కృష్ణాజిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొల్లు కృష్ణ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా బాబ్జీ మాట్లాడుతూ రాష్ట్రంలోని రెండు ప్రాంతీయ పార్టీలు వైసిపి, టిడిపి వైఫల్యం చెందాయన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్షం పూర్తిగా డీలా పడిపోయిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రతిపక్ష పాత్రను పోషించాలని అన్నారు. సమన్వయ కర్తలు ధనేకుల మురళీమోహన్ రావు,మొవ్వ మోహన్ రావు, అబ్దుల్ మతీన్,అందే శ్రీ రామ్మూర్తి, పిసిసి డెలిగేట్ కోకా ఫణి భూషణ్ ,వెలిసిల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

జివి రమణకు సన్మానం

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న జీవీ రమణకు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఉయ్యూరు మండల శాఖ నాయకులు బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉయ్యూరు మండల విద్యాశాఖ అధికారిని బి. సుధారాణి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు ,పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు సుమంత్, రిటైర్డ్ ప్రధానోపా ధ్యాయులు కేవి విశ్వమోహన్, యుటిఎఫ్ నాయకులు పి.వి రమణ , రవి కాంత్ పాల్గొన్నారు.



26న ధర్నాపై కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-మైలవరం: రైతాంగ సమస్యలపై ఈ నెల 26వ తేదీన విజయవాడలో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి పివి ఆంజనేయులు కోరారు. ధర్నా జయప్రదం కోరుతూ బుధవారం కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం స్థానిక రైతు సంఘం కార్యాలయంలో ప్రజా సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతాంగ సమస్యలను ఈ ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదన్నారు. వ్యవసాయ పంటలకు సరైన మద్దతు ధరలు లేనందున రైతులు నష్టపోతున్నారని తెలిపారు. రైతులు, వ్యవసాయ కార్మికులకు నెలకు రూ.10 వేలు పెన్షన్ సౌకర్యాన్ని వర్తింపచేయాలని, ఎలక్ట్రిసిటీ బిల్లును ఉపసంహరించాలని, 2013 భూ సేకరణ చట్టం అమలు చేయాలని, నిర్బంధ భూ సేకరణ చట్టాన్ని విరమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వి.నాగరాజు, ఉపాధ్యక్షులు ఆనందరావు, రైతు సంఘం జిల్లా నాయకులు మద్దిరెడ్డి మాధవరెడ్డి, రైతు సంఘం మైలవరం మండల అధ్యక్ష కార్యదర్శులు రావుల సుబ్బారావు, వజ్రాల వెంకటరెడ్డి, తిరువూరు కార్యదర్శి ఎస్ వెంకటేశ్వర్లు, గంపలగూడెం అధ్యక్షులు వీరభద్రం, ఏ కొండూరు కార్యదర్శి



ఆళ్ల అమ్మిరెడ్డి, సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్ సుధాకర్, ఉయ్యూరు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




బస్టాప్ ఏర్పాటు చేయాలని విద్యార్థుల ధర్నా

ప్రజాశక్తి-కంచికచర్ల: కంచికచర్లలో ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వెళ్లే రోడ్డు వద్ద ఆర్టీసీ రిక్వెస్ట్ స్టాప్ ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు జి.గోపినాయక్ మాట్లాడుతూ కంచికచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్‌హెచ్ 65 మెయిన్ రోడ్డుకు సమీపంలో ఉందన్నారు. ఈ కళాశాలకు ఇబ్రహీంపట్నం, కేతనకొండ, జూపూడి, కేలేశ్వరపురం, పరిటాల, పెద్దాపురం, జుజ్జూరు, జమ్మవరం నుండి విద్యార్థులు వస్తున్నారన్నారు. కళాశాల సమీపంలో ఎక్స్‌ప్రెస్, పల్లె వెలుగు బస్సులు ఆపడం లేదని చెప్పారు. విద్యార్థుల కోసం ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఆర్టీసీ రిక్వెస్ట్ షాప్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు ఎం.సోమేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షురాలు జాహిద, కళాశాల ఎస్ఎఫ్ఐ కమిటీ నాయకులు దీపిక, వరలక్ష్మి, ఇందు, తులసి తదితరులు పాల్గొన్నారు

ఫెన్సింగ్ పోటీలకు సీతయ్య ఎంపిక

ప్రజాశక్తి-మైలవరం: జాతీయ స్థాయి ఫెన్సింగ్ పోటీలకు



స్థానిక లక్కిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి ఎంపికైనట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ ఇల్లా రవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తమ కళాశాలకు చెందిన బిఎ ద్వితీయ సంవత్సరం చదువుతున్న సీతయ్య ఇటీవల జరిగిన కృష్ణా యూనివర్సిటీ అంతర్ కళాశాలల ఫెన్సింగ్ పోటీలలో బంగారు పతకాన్ని సాధించి జమ్మూ కాశ్మీర్లో జరిగే జాతీయ స్థాయి ఫెన్సింగ్ పోటీలకు ఎంపికయ్యారనీ అన్నారు .జాతీయ పోటీలకు ఎంపికైన సీతయ్యను అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.

వరద బాధితులకు చేయూత

ప్రజాశక్తి-మైలవరం: ఉమ్మడి కృష్ణా జిల్లాలో వరద విపత్తు బాధితులకు లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఎమర్జెన్సీ



గ్రాంట్ నుండి వచ్చిన దుస్తులు, దుప్పట్లు, నిత్యావసర వస్తువులను బుధవారం లైన్స్ క్లబ్ ఆఫ్ మైలవరం ఆధ్వర్యంలో ఎస్ఎస్ బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియంలో వరద బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో ఫస్ట్ వైస్ డిస్టిక్ గవర్నర్ ఆంజనేయులు, ప్రసాద్, జాస్తి వెంకటేశ్వరరావు, శ్రీధర్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

మద్యం షాపులను నియంత్రించాలి : పోతిన

ప్రజాశక్తి-వన్‌టౌన్: విజయవాడ పశ్చిమ నియోజకవర్గం సితార సెంటర్ నుండి గొల్లపూడి కమర్షియల్ కాంప్లెక్స్ పప్పుల బజార్ వరకు కిరాణా షాపులతో సమానంగా 12 మద్యం షాపులు, బార్లు వెల్లువలా వెలిసాయని వైసీపీ నేత పోతిన మహేష్ ధ్వజమెత్తారు. బుధవారం మహేష్ ఈ మేరకు వివరాలతో ఒక వీడియోక్లిప్ విడుదల చేశారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు మద్యం షాపులను విచ్చలవిడిగా అందుబాటులోకి తెచ్చిందని విమర్శించారు. ఈ వైన్ షాపులకి సమీపంలో ప్రముఖ వ్యాపార వాణిజ్య సముదాయం, పప్పుల బజారు, కాలేజీలు, స్కూలు, దేవాలయాలు కూడా ఉన్నాయన్నారు. నిబంధనలను పాటించకుండా యదేచ్ఛగా అనుమతులు ఏ విధంగా మంజూరు చేశారని ప్రశ్నించారు.

ఎపిఎస్ఒపిసిఎ చైర్మన్‌గా దేవదత్తు



ప్రజాశక్తి-తిరువూరు: టిడిపి తిరువూరు నియోజవర్గ నాయకులు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శావల దేవదత్తు ఎపి స్టేట్ ఆర్గానిక్ ప్రొడక్ట్స్ సర్టిఫికేషన్ అథారిటీ (ఎపిఎస్ఒపిసిఎ) చైర్మన్‌గా గుంటూరులోని ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. ముఖ్యఅతిథిగా ఎంపి కేశినేని శివనాథ్ పాల్గొని దత్తుకు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ రైతులకు వ్యవసాయం లాభసాటిగా మారాలంటే నేచురల్ ఫార్మింగ్ ఒకటే మార్గం అన్నారు. రైతులందరు వ్యవసాయ రంగంలో వచ్చిన కొత్త విధానాలు, కొత్త పద్ధతులు నేర్చుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నో సబ్సీడీలు ఇస్తుందని, వాటిని ఉపయోగించుకునే విధంగా రైతులకు అవగాహన పెంచి ముందుకి తీసుకువెళ్లాలని దేవదత్తుకు సూచించారు. వ్యవసాయానికి సంబంధించిన సమస్యలు అధిగమించేందుకు అగ్రికల్చరల్ యూనివర్శిటీని ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఎస్ఒపిసిఎ డైరెక్టర్ వినయ్ చందు, ఎన్.జి.రంగా అగ్రికల్చర్ యూనివర్శిటీ ఉపకులపతి ఆర్.శారద దేవి, టీడీపి నియోజక వర్గ నాయకులు చెరుకూరి రాజేశ్వరరావు, తాళ్లూరి రామారావు, గద్దె వెంకటేశ్వరరావు, వెదురు వెంకట నర్సిరెడ్డి, బొమ్మసాని ఉమామహేష్, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మనుబోలు శ్రీనివాస్ పాల్గొన్నారు.



కుక్కల బెడదపై వినతి

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో కుక్కల బెడద ఎక్కువ అవటంతో ఉదయం వాకింగ్ వెళ్లే ఉద్యోగులు వారు భయాందోళనలో ఉన్నారని, కాలనీలో వీధుల్లో చిన్నపిల్లల్ని, పెద్దల్ని కుక్కలు కరుస్తున్నాయని, కొండపల్లి, ఇబ్రహీంపట్నం ప్రభుత్వ హాస్పిటల్లో వ్యాక్సిన్ లేక విజయవాడ వెళ్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని, కుక్కల తీవ్రతను తగ్గించాలని సిపిఎం నాయకులు కొండపల్లి మున్సిపల్ కమిషనర్ పి.శ్రీనివాస్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. దీనిపై మున్సిపల్ కమిషనర్ స్పందిస్తూ కుక్కల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కొండపల్లి పట్టణ కార్యదర్శి ఎం మహేష్, పట్టణ కమిటీ సభ్యులు ఎ.విఠల్ రావు, ఎస్.కె భాషా, ఎల్ పార్వతి కే బేబీ సరోజినీ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

ప్రజాశక్తి-తిరువూరు: తనతో కలిసి చదువుకున్న మిత్రుడు కుటుంబానికి తిరువూరు పూర్వ విద్యార్థుల సంఘం (తోసా) సభ్యులు బుధవారం ఆర్థిక సహాయం అందజేశారు. మిరియాల నాగేశ్వరరావు ఇటీవల అకాల మరణం చెందారు. దీంతో కుటుంబం ఆర్థిక ఇబ్బందులు పడకుండా, కుటుంబ పోషణ నిమిత్తం రూ.1.74 లక్షల చెక్కు అందజేశారు.

సమస్యలు పరిష్కరించాలని విద్యుత్ కార్మికుల ధర్నా



ప్రజాశక్తి-విజయవాడ: ఈ నెల 22న జరిగే హెచ్‌ఆర్ కమిటీ సమావేశంలో విద్యుత్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, పీస్ రేటు కార్మికుల సమస్యలు పరిష్కరించే దిశగా నిర్ణయాలు చేయాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ కోరారు. బుధవారం స్థానిక ధర్నా చౌక్‌లో ధర్నా అనంతరం ఎన్‌టిఆర్ జిల్లా డిఆర్ఓ లక్ష్మీనరసింహం, విద్యుత్ ఎస్ఇ మురళి మోహన్, డీసీయల్ లక్ష్మణ్, ట్రాన్సకో ఎస్ఇ రాజగోపాల్ నాయుడుకు నేతలు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి యూనియన్ జిల్లా అధ్యక్షులు విజయరావు అధ్యక్షత వహించగా శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు, ట్రాన్స్‌కో,డిస్కంలలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతేగాక 2018 పి.ఆర్.సి ఎరియర్స్ వెంటనే చెల్లించాలని, పెండింగ్ లో ఉన్న కారుణ్య నియామకాలను వెంటనే చేపట్టి ఆ కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం ఐ.టి.ఐ విద్యార్హత ఉన్న వాచ్మెన్లు అందరికీ షిఫ్ట్ ఆపరేటర్లుగా అవకాశం కల్పించాలని కోరారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ 20 లక్షలు ఇవ్వాలని, పీస్ రేట్ కార్మికులైన , స్టోర్ హమాలీలు, బిల్ కలెక్షన్ ఏజెంట్లు, ఎస్పీయం కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి, కనీస వేతనం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులి అనిల్‌కుమార్, సిఐటియు సెంట్రల్ సిటీ అధ్యక్షులు కె దుర్గారావు, నాయకులు టి ప్రభుదాస్, ఎస్ విజయరావు, రమణ, ప్రసాద్, విజయచందర్, కుమార్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

వచ్చే నెలలో పాడి రైతులకు బోనస్ పంపిణీ

ప్రజాశక్తి-కంచికచర్ల: పాడి రైతులకు బోనసుగా 12 కోట్ల రూపాయలను డిసెంబర్‌లో అందజేయున్నట్లు మైలవరం క్లస్టర్ మేనేజర్ వెంకటేశ్వరరావు తెలిపారు. కంచికచర్లలో బుధవారం పాల ఉత్పత్తిదారుల సంఘం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతు పక్షపాతిగా పేరుపొందిన కష్ణా మిల్క్ యూనియన్ పాడి రైతులకు మరింత తోడ్పాటును అందించాలని కృత నిచ్చయంతో ఉందని పేర్కొన్నారు. పెంచిన పాల సేకరణ ధర, బోనస్‌తో కలిపి కృష్ణ మిల్క్ యూనియన్ చెల్లించబోతున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో పాల ఉత్పత్తి సంఘం సభ్యులు కవిత, బి.శ్రీనివాసరావు, తిరుపతిరావు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

'కేశవ చంద్ర రామావత్' ప్రమోషన్

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: కేశవ చంద్ర రమావత్ చిత్రం ఒక ట్రైబల్ స్టోరీ అని సినీనటుడు జబర్దస్త్ రాకేష్ తెలిపారు. ఈ నెల 22న కెసిఆర్ చిత్రం విడుదల కానుందని, చిత్రాన్ని వీక్షించి తమను ఆదరించాలని కోరారు. విజయవాడలో కేసీఆర్ చిత్ర బృందం బుధవారం సందడి చేసింది. చిత్ర ప్రమోషన్‌లో భాగంగా పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్డులోని మయూరి తెలుగు రుచులు హోటల్ లో చిత్ర యూనిట్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ తమ చిత్రానికి ఆంధ్రాలో ఉన్న ఆదరణ తెలంగాణలో లేదన్నారు. ఈ చిత్రంలో నాలుగు పాటల్లో ఒక పాటని కేసీఆర్ ఆవిష్కరించారని, ఇది కేసీఆర్ మీద నిర్మించిన చిత్రం కాదని, పూర్తిగా ట్రైబల్ స్టోరీ అని తెలిపారు. లంబాడీల జీవిత శైలి, బావ మరదలు ప్రేమ కథ,



తండ్రి కొడుకుల మధ్య బంధాన్ని చిత్రంలో చూపించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నటి సుజాత పాల్గొన్నారు.